పారదర్శక ఓటరు జాబితాకు సహకరించాలి

డీఆర్వో నగేష్

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

పారదర్శక ఓటరు జాబితా రూపకల్పనకు రాజకీయ పార్టీలు సహకరించాలని డీఆర్వో నగేష్ కోరారు. శనివారం డీఆర్వో ఛాంబర్‌లో పొలిటికల్ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని అన్ని గ్రామాలలో ఓటర్లకు ఈవీఎం, వీవీప్యాట్లపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని ఐదు నియోజకవర్గాలలోని అన్ని గ్రామాలలో మొబైల్ వ్యాన్‌ల ద్వారా ఓటర్లకు అవగాహన కల్పిస్తామన్నారు. ఒక్కో మొబైల్ వ్యాన్ ద్వారా రోజు రెండు గ్రామాల చొప్పున ఓటర్లకు అవగాహన కల్పిస్తామన్నారు. స్పెషల్ సమ్మరీ రివిజన్-2కు సంబంధించి ఆగస్టు 21న డ్రాఫ్ట్ ఓటర్ లిస్టు ప్రచురితమవుతుందని తెలిపారు. ఇప్పటివరకు నమోదైన ఫారం 6,7,8 ల వివరాలను, పరిశీలన పూర్తై డిస్పోజల్ చేసిన వివరాలను వెల్లడించారు. 1400 కన్నా ఎక్కువ ఓటర్లు ఉన్న పోలింగ్ కేంద్రాలను గుర్తించి, మరో పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయడానికి సహకరించాలని కోరారు. సీపీఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిముల మాణిక్ మాట్లాడుతూ వికలాంగుల కోసం పోలింగ్ స్టేషన్లో ప్రత్యేక ఏర్పాటు చేయాలని కోరారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై గట్టి నిఘా ఉంచాలన్నారు. సమావేశంలో వివిధ పొలిటికల్ పార్టీల ప్రతినిధులు, కలెక్టరేట్ ఏవో మహిపాల్ రెడ్డి, ఎన్నికల విభాగపు అధికారులు పాల్గొన్నారు.



మెదక్ సంగారెడ్డి సిద్దిపేట



1

నవతెలంగాణ

ఆదివారం 23 జులై 2023

యువతకు లైసెన్స్ గాలం

- తాజాగా సంగారెడ్డి, నారాయణఖేడ్, మెదక్‌లో షురూ
- ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాల్లో కౌంటర్లు
- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉచిత లైసెన్స్‌ల జాతర
- ఇప్పటికే సిద్దిపేట, గజ్వేల్, దుబ్బాకలో దరఖాస్తుల స్వీకరణ





- లీడర్ల ప్రచారాలకు రవాణా అధికారుల తోడ్పాటు
- నియోజకవర్గంలో ఐదారువేల దరఖాస్తుల సేకరణ

ఎన్నికల వేళ యువతను ఆకర్షించేందుకు రాజకీయ నాయకులు ఉచిత డ్రైవింగ్ లైసెన్స్‌ల పేరిట గాలమేస్తున్నారు. అధికార, విపక్ష పార్టీలన్నీ ఉచితంగా లైసెన్స్‌లు ఇప్పిస్తామంటూ ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టాయి. సిద్దిపేట జిల్లాలో మొదలైన ఉచిత లైసెన్స్‌ల వ్యవహారం మెదక్, సంగారెడ్డి జిల్లాకు పాకింది. ఎమ్మెల్యేలు, ఎంపీలు, నియోజకవర్గ నాయకులు తమ క్యాంపు కార్యాలయాల్లో ప్రత్యేక కౌంటర్లు పెట్టి దరఖాస్తుల్ని స్వీకరిస్తున్నారు. లీడర్ల రాజకీయ ప్రయోజనం కోసం చేపట్టిన ఉచిత డ్రైవింగ్ లైసెన్స్‌లిచ్చే కార్యక్రమానికి రవాణా శాఖ అధికారులు తలూపడం ఏమిటనే విమర్శ వినిపిస్తోంది.



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

నియోజవర్గంలోని యువతను ఆకర్షించేందుకు ఉచిత డ్రైవింగ్ లైసెన్స్‌లు ఇప్పిస్తామంటూ ఓ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. దుబ్బాక, సిద్దిపేట నియోజకవర్గాల్లో ఇదో సంక్షేమ పథకం మాదిరిగా ప్రచారం చేశారు. ఇప్పుడు మెదక్, సంగారెడ్డి, నారాయణఖేడ్, పటాన్‌చెరులోనూ జోరందుకుంది. అసెంబ్లీ నియోజకవర్గాల వారిగా ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎన్నికల్లో పోటీ చేయాలని బావిస్తున్న నాయకులు ఉచిత లైసెన్స్‌ల కార్యక్రమాన్ని చేపట్టారు.

ఒక్కో నియోజకవర్గంలో ఐదారు వేల దరఖాస్తులు

18 ఏళ్ల వయసు పైబడిన యువతీయువకులకు ఉచితంగా లైసెన్స్‌లు ఇప్పిస్తామంటూ ఆయా నియోజకవర్గాల్లో దరఖాస్తుల్ని సేకరిస్తున్నారు. దుబ్బాక నియోజకవర్గంలో ఎమ్మెల్యే రఘునందన్‌రావు, ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి ఇద్దరూ తమ క్యాంపు కార్యాలయాల్లో ప్రత్యేక కౌంటర్లు పెట్టారు. ఇద్దరు కూడా వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేలుగా పోటీ చేయనున్నారు. అందు కోసం యువతీయువకుల్ని ఆకర్షించడం కోసం లైసెన్స్‌లు ఇప్పిస్తున్నారు. నియోజకవర్గంలోని మిరుదొడ్డి, దౌల్తాబాద్, దుబ్బాక, నార్సింగ్, చేగుంట, తొగుట, రాయపోలు మండలాల్లోని యువత దరఖాస్తులు చేసుకోవాలని ఫ్లెక్సీలు, కరపత్రాలు, సోషల్ మీడియాలో పోస్టుల ద్వారా విస్తృతంగా ప్రచారం చేశారు. క్యాంపు కార్యాలయాల్లో ఐదారుగురు యువకుల్ని పెట్టి దరఖాస్తులు తీసుకుంటున్నారు. ఇంతకు ముందే సిద్దిపేట నియోజకరవ్గంలో ఇదే కార్యక్రమాన్ని మంత్రి హరీశ్‌రావు తరపున నిర్వహించారు. తాజాగా మెదక్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి తన క్యాంపు కార్యాయంలో పది మంది యువకులతో కౌంటర్లు పెట్టి దరఖాస్తులు తీసుకుంటున్నారు. హావేలీఘనపూర్, పాపన్నపేట, మెదక్, చిన్న శంకరంపేట, రామాయంపేట, నిజాంపేట మండలాల నుంచి యువకులు వచ్చి బారులు తీరి దరఖాస్తులిస్తున్నారు. ఆయా మండలాలకు పార్టీ తరపున ఒకరిద్దర్ని బాధ్యుల్ని పెట్టి గ్రామాల వారిగా లైసెన్స్‌లు లేని వారిని గుర్తించి దరఖాస్తులు చేయిస్తున్నారు. ఇప్పటికే పాపన్నపేట మండలం నుంచి 1250, హవేలీఘన్‌పూర్ నుంచి 1400 దరఖాస్తులు వచ్చాయి. ఇలా నియోజకవర్గంలో ఆరువేలకుపైగా దరఖాస్తులు వచ్చే అవకాశముంది. సంగారెడ్డి నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర చేనేత అభివృద్ధి సంస్థ చైర్మన్ చింత ప్రభాకర్ కూడా యువత ఓట్ల కోసం ఈ నెల 19 నుంచి 29వ తేదీ వరకు దరఖాస్తులు చేసుకోవాలని ఫ్లెక్సీలు, సోషల్ మీడియాలో ప్రచారం చేశారు. తన క్యాంపు కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్లు పెట్టి దరఖాస్తులు తీసుకుంటున్నారు. నారాయణఖేడ్ నియోజవర్గంలో ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి కూడా తన క్యాంపు కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్లు పెట్టి దరఖాస్తుల్ని సేకరిస్తున్నారు. పటాన్‌చెరులో ఆటో, ట్రాలీ డ్రైవర్లకు లైసెన్స్‌లు ఇప్పించారు.

లైసెన్స్ పేరిట డేటా సేకరణ

ఉచిత లైసెన్స్‌ల పేరిట యువత నుంచి డేటా సేకరిస్తున్నారు. దరఖాస్తుతో పాటు ఆధార్‌కార్డు, ఫోన్ నెంబర్, ఈ మేయిల్, ఊరు, మండలం వంటి పూర్తి అడ్రస్ వివరాలు తీసుకుంటున్నారు. దరఖాస్తుదారుడి వివరాలను కంప్యూటర్‌లో నమోదు చేస్తున్నారు. అట్టి వివరాలను రాబోయే ఎన్నికల వేళ ఉపయోగించుకునే అవకాశముంది. ఆర్టీఏ ఆఫీస్‌లో దరఖాస్తుల్ని అందజేయడం పేరిట పూర్తి వివరాలు తీసుకుంటున్నారు. ఆ వివరాల ప్రకారం రాబోయే ఎన్నికల్లో యువతకు ఎన్నికల ప్రచారానికి సంబంధించిన మెసేజ్‌లు, అభ్యర్థికి సంబంధించిన వీడియోలు పంపి ప్రచారం చేసుకునే అవకాశముంది. డబ్బుల పంపిణీ, ప్రచారం కోసం ఇదంతా ఉపయోగపెట్టుకోనున్నారు. ఆర్టీఏ అధికారులు ఒకే సారి వేలాది మందికి లైసెన్స్‌లిచ్చేందుకు సిద్ధపడుతున్నారు. ఇలా చేస్తే డ్రైవింగ్ టెస్ట్‌లో చూసిచూడనట్లు ఇస్తే ఎలా అని ప్రశ్నిస్తున్నారు.



చింత ప్రభాకర్, ...

నియోజకవర్గంలో రూ.2 కోట్ల ఖర్చు

లైసెన్స్‌లు ఇస్తున్నామని చేసుకుంటున్న ప్రచారం ఎక్కువ చేసే సాయం తక్కువ అన్నట్లుగా ఉంది. ఒక్కో వ్యక్తికి లైసెన్స్ తీసుకోవాలంటే ముందుగా స్లాట్ బుక్ చేసుకోవాలి. ఫోర్ వీలర్‌కు రూ.500, టూ వీలర్‌కు రూ.300 స్లాట్ బుకింగ్ సందర్భంగా చెల్లించాలి. లెర్నింగ్ ఇచ్చాక నెల రోజుల తర్వాత డ్రైవింగ్ టెస్టింగ్ ఉంటుంది. అప్పుడు ఫోర్ వీలర్ లైసెన్స్‌కు రూ.1430, టూ వీలర్‌కైతే రూ.1100 చాలన్ కట్టాలి. ఇలా ఒక వ్యక్తి టూ వీలర్‌కైతే రూ.1400, ఫోర్ వీలర్‌కైతే రూ.2 వేలు రవాణా శాఖకు చెల్లించాల్సి ఉంటుంది. ఏజెంట్ ద్వారా లైసెన్స్ పొందాలంటే సగటు రూ.4 వేలు ఖర్చు అవుతాయి. చాలన్స్ కట్టడం, ఆర్టీఏ అధికారులతో ప్రత్యేకంగా టెస్టింగ్ క్యాంపు పెట్టడం, దరఖాస్తుల స్వీకరణ కోసం కౌంటర్లు, సిబ్బంది కోసం ఇలా ఒక్కో నియోజకవర్గంలో ఐదు వేల మందికి లైసెన్స్ ఇప్పించడం ద్వారా రూ.కోటీన్నర నుంచి రూ.2 కోట్ల వరకు ఖర్చు చేస్తున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో పది అసెంబ్లీ నియోకజవర్గాల్లోనూ ఉచిత లైసెన్స్‌లు ఇప్పించే కార్యక్రమం పేరిట రూ.20 కోట్ల వరకు లీడర్లు వెచ్చించనున్నారు.

మణిపూర్ సీఎం రాజీనామా చేయాలి



- మణిపూర్‌లో మహిళలపై దాడులు, హత్యలకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలి
- సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చుక్క రాములు

నవ తెలంగాణ సిద్దిపేట అర్బన్

'మణిపూర్‌లో గిరిజన మహిళలను నగ్నంగా ఊరేగించారు. అమాయకులను హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలి. కొన్ని రోజులుగా ఇలాంటి ఘటనలు జరుగుతూనే ఉన్నాయని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి అనడం సభ్య సమాజం తలదించుకునేలా ఉంది. ఇలాంటి అసమర్థ ముఖ్యమంత్రి రాజీనామా చేయాలి' అని సీపీఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చుక్క రాములు డిమాండ్ చేశారు. సీపీఎం సిద్దిపేట జిల్లా కమిటీ సమావేశం శనివారం జిల్లా కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా చుక్క రాములు మాట్లాడుతూ మైతి, కుకీ తెగల మధ్య చాలా కాలం నుంచి ఘర్షణలు జరుగుతున్నాయని తెలిపారు. వాటిని చర్చల ద్వారా పరిష్కరించాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్నాయన్నారు. ఎనభై రోజులుగా మణిపూర్‌లో ఇంటర్‌నెట్‌ను కూడా బంద్ చేసి అక్కడి సమాచారం బయట ప్రపంచానికి తెలియకుండా చేయడం ఆ రాష్ట్రంలో ప్రజల పట్ల జరుగుతున్న దాడులు, అరాచకాలకు నిదర్శమన్నారు. బేటీ బచావో, బేటీ పడావో అని నినాదం ఇచ్చే బీజేపీ పాలిత రాష్ట్రాలలో మహిళలకు, దళితులు, గిరిజనులకు, మైనార్టీలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. మణిపూర్‌లో అంత దారుణం జరిగితే... ప్రతిపక్షాలు పార్లమెంట్‌ను స్తంభింపజేస్తే తప్ప అరెస్ట్ చేసే పరిస్థితి లేదన్నారు. చట్టాలను అమలు చేయకుండా, ప్రజాస్వామ్యాన్ని ధ్వంసం చేసి బీజేపీ, ఆర్ఎస్ఎస్ ప్రయత్నం చేస్తూ మతోన్మాద ఎజెండాను అమలు చేస్తున్నారని అన్నారు. ఈ విధానాలు లౌకిక దేశమైన భారత్‌లో సాగవన్నారు. దేశంలో మత సామరస్యాన్ని కాపాడేందుకు ఉద్య మించాలని పిలుపునిచ్చారు. సీపీఎం కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కాముని గోపాలస్వామి, రాళ్ల బండి శశిధర్,దాసరి కళావతి,సందబోయిన ఎల్లయ్య, గొడ్డుబర్ల భాస్కర్, జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట్ మావో,ఆలేటి యాదగిరి,అమ్ముల బాల నర్సయ్య,బద్దిపడిగా కృష్ణారెడ్డి, చొప్పరి రవికుమార్,సింగిరెడ్డి నవీన,అత్తిని శారద,బండకింది అరుణ్ కుమార్, సనాది భాస్కర్ పాల్గొన్నారు.



నవతెలంగాణ-సంగారెడ్డి: మణిపూర్ రాష్ట్ర ముఖ్యమంత్రిని బర్తరఫ్ చేయాలని, మణిపూర్‌లో శాంతి నెలకొల్పాలని, ఆదివాసీ మహిళలపై అత్యాచారనికి పాల్పడిన దుండగులను కఠినంగా శిక్షించాలని సీఐటీయూ రాష్ట్రం ఉపాధ్యక్షులు జె.మల్లికార్జున్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మణిపూర్ ఘటనను నిరసిస్తూ శనివారం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సంగారెడ్డి కొత్త బస్టాండ్ వద్ద ప్లకార్డులు ప్రదర్శించారు. పెద్ద ఎత్తున నినాదాలతో మణిపూర్ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జె.మల్లికార్జున్ మాట్లాడుతూ మూడు నెలల నుండి మణిపూర్ రాష్ట్రంలో హింసాత్మక ఘటనలు జరుగుతున్నా ప్రధాని మోడీ, మణిపూర్ సీఎం పట్టించుకోవటం లేదని విమర్శించారు. కుకీ తెగకు చెందిన ఆదివాసీ మహిళలను నగ్నంగా ఊరేగించి సామూహిక లైంగిక దాడి హత్య చేయడం సభ్య సమాజం తలదించుకునే విధంగా ఉందని అన్నారు. మూడు నెలల ఇలాంటి ఘటనలు జరుగుతున్న ప్రధాని మోడీ విదేశీ యాత్రలకు ప్రాధాన్యం ఇస్తున్నారే తప్ప గట్టి చర్యలు చేపట్టడం లేదన్నారు. మణిపూర్‌లో జరుగుతున్న ఘటనలకు పూర్తి బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వలేదే అన్నారు. వెంటనే మణిపూర్ రాష్ట్ర ముఖ్యమంత్రిని బర్తరఫ్ చేయాలన్నారు. అఖిల పక్ష సమావేశం నిర్వహించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మాణిక్,సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి. సాయిలు,జిల్లా ఉపాధ్యక్షులు కే. రాజయ్య, వ్యకాస వ్యకాస జిల్లా కార్యదర్శి ఎం నర్సింలు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి నర్సింహారెడ్డి,కేవీపీయస్ జిల్లా అధ్యక్షులు అశోక్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కే. రాజయ్య , ఉపాధ్యక్షులు యాదవరెడ్డి ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మహేష్, రమేష్, డివైఎఫ్ఐ జిల్లా నాయకులు బాలరాజ్, ప్రజా సంఘాల నాయకులు కృష్ణ దత్తు, ప్రవీణ్,సత్యనారాయణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ మిరు దొడ్డి : సభ్య సమాజం తలదించుకునేలా మణిపూర్ ఘటన చోటు చేసుకుందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మామిడి మోహన్ రెడ్డి అన్నారు. మహిళలను నగ్నంగా ఊరేగించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అక్బర్‌పేట భూంపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మామిడి మోహన్ రెడ్డి మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వం గొప్పలు చెప్పుకోవడం మానేసి మహిళలకు జరుగుతున్న అవమానాలను అరికట్టాలని సూచించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు వెంకటరెడ్డి, స్వామి, ప్రవీణ్ పలువురు పాల్గొన్నారు.



నవ తెలంగాణ- నిజాంపేట: మణిపూర్ సంఘటనకు బాధ్యులైన దుండగులను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఉరిశిక్ష విధించాలని, పవిత్రమైన భారతదేశాన్ని పాలించే హక్కు మోడీకి లేదని, మణిపూర్ ముఖ్యమంత్రి బిరణ్‌సింగ్ తక్షణమే రాజీనామా చేయాలని మాల మహానాడు మెదక్ జిల్లా అధ్యక్షుడు సంజీవ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో స్త్రీలకు రక్షణ కరువైందని, సుప్రీంకోర్టు జోక్యం చేసుకుని చర్యలు తీసుకోవాలని తెలిపారు. మణిపూర్‌లో శాంతి భద్రతలు క్షీణించాయన్నారు.

నవతెలంగాణ-నారాయణఖేడ్: మణిపూర్‌లో మహిళలపై అరాచకాలను అరికట్టి దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ కేవీపీఎస్ ఆధ్వర్యంలో దుండగుల దిష్టిబొమ్మను శనివారం దహనం చేశారు. కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కోటారి నర్సింలు మాట్లాడుతూ మణిపూర్‌లో మహిళలను నగ్నంగా ఊరేగిస్తుంటే బీజేపీ ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. నిందితులను బహిరంగంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కెవిపియస్ జిల్లా కమిటి సభ్యులు యస్,గణపతి, సామాజిక సంఘం డివిజన్ అధ్యక్షులు ఎస్, నరసింహులు ఎ,అరుణ్, నర్సాపూర్ శంకర్, రమేష్, శివానంద్ నవిన్,అంతేశ్వర్,శివ,రాజేందర్,నిఖిల్,బాల్ పాల్గొన్నారు.





నవతెలంగాణ- సదాశివపేట: 'మణిపూర్ రాష్ట్రంలో కుకీ తెగకు చెందిన ఇద్దరు ఆదివాసీ మహిళలను నగ్నంగా ఊరేగించి లైంగిక దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి. మణిపూర్ రాష్ట్రంలో జరుగుతున్న అకృత్యాలపై కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి విడనాడాలి. శాంతి భద్రతల పరిరక్షణలో విఫలమైన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎస్, బీరణ్‌సింగ్ తక్షణమే రాజీనామా చేయాలి' అని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వి.ప్రవీణ్‌కుమార్ డిమాండ్ చేశారు. మణిపూర్‌లో మహిళలపై అత్యాచారం చేసిన దుండగులను శిక్షించాలని డిమాండ్ చేస్తూ శనివారం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఆ రాష్ట్రంలో శాంతి భద్రతలను నెలకొల్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కలుగత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రమేష్ గౌడ్, గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా కార్యదర్శి దశరథ్ సిఐటియు నాయకులు శేఖర్ బుచ్చయ్య గణేష్ నగేష్ ముస్తఫా రామచందర్ గణేష్ సాయి తదితరులు పాల్గొన్నారు.





నవతెలంగాణ జహీరాబాద్: మణిపూర్‌లో ఆదివాసి గిరిజన మహిళలను నగ్నంగా ఊరేగించిన దుండగులను కఠినంగా శిక్షించాలని, ఈ ఘటనకు బాధ్యత వహిస్తూ మణి పూర్ బీజేపీ ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయాలని ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షులు రాజేష్ డిమాండ్ చేశారు.

శనివారం ఎమ్మార్వో కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం దోషులను పై కఠిన చర్యలు తీసుకోవాలని మణిపూర్ రాష్ట్రంలో శాంతి భద్రతలను నెలకొల్పాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, కార్యక్రమంలో నాయకులు, హరీష్ దుర్గాప్రసాద్ దినేష్ సతీష్ బన్నీ పాండు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ జగదేవపూర్: మణిపూర్ ఉదంతంలో నిందితులను వెంటనే ఉరి తీయాలని డిమాండ్ చేస్తూ శనివారం మండలంలోని వట్టిపల్లిలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి మణిపూర్‌లో శాంతి భద్రతలను నెలకొల్పాలన్నారు. తప్పెట్ల రాజు, మాచర్ల శ్రీకాంత్, తప్పెట్ల కరుణాకర్, ఎర్రవల్లి సామెల్, మాచర్ల దాసు, తప్పెట్ల మహేష్, ఎర్రవల్లి కరుణాకర్, తప్పెట్ల గణేష్ పాల్గొన్నారు.

నవ తెలంగాణ- గజ్వేల్ : మణిపూర్‌లో ఇద్దరు కుకీజాతి స్త్రీలను నగ్నంగా ఊరేగించి అత్యాచారం చేసిన దుండగులను తక్షణమే శిక్షించాలనాతీఇ సీపీఐ గజ్వేల్ నియోజకవర్గం కార్యదర్శి శివలింగ కృష్ణ డిమాండ్ చేశారు. శనివారం గజ్వేల్‌లో విలేకరులతో మాట్లాడుతూ ఈ ఘటనపై ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్రపతి వెంటనే అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి శాంతిభద్రతలు నెలకొల్పాలని కోరారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు కొండిరాజు కొండ కింది పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ దౌల్తాబాద్: మణిపూర్ సంఘటన నిందితులను కఠినంగా శిక్షించాలని బహుజన సంఘాల జేఏసీ నాయకుడు జంగపల్లి సాయిలు డిమాండ్ చేశారు. ఉన్మాద రాజకీయాలను, వాటి సైద్ధాంతిక భావజాలాన్ని తిప్పికొడదామన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

రోడ్డు ప్రమాదంలో బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు, కుమారుడి మృతి







నవతెలంగాణ- నార్సింగి

44వ జాతీయ రహదారి మరోసారి రక్తమోడింది. ఒక దుర్ఘటన మరవక ముందే మరో సంఘటన జరుగుతూనే ఉంది. మెదక్ జిల్లా నార్సింగి మండలంలోని 44వ జాతీయ రహదారి వల్లూరు సమీపంలో శనివారం జరిగిన ఘోరరోడ్డు ప్రమాదంలో బీఆర్ఎస్ పార్టీ నార్సింగి మండల మాజీ అధ్యక్షుడు, పీఏసీఎస్ మాజీ చైర్మన్ కేతావత్ తౌర్య నాయక్(45), ఆయన చిన్న కొడుకు అంకిత్(9) మతి చెందారు.

శనివారం ఉదయం 7.30 గంటలకు తౌర్యా నాయక్ నార్సింగి మండలం పెద్ద తండా నుంచి కర్నాల్‌పల్లి ఎల్లమ్మ గుడికి చిన్న కుమారుడు అంకిత్‌తో పాటు తన కారులో బయలు దేరారు. వల్లూరు సమీపంలోకి రాగానే కారు టైరు పగిలి పోవడంతో హైదరాబాద్ వైపు ప్రయాణిస్తున్న కారు అదుపు తప్పి నిజామాబాద్ వెళ్లే రోడ్డుపైకి వచ్చేసింది. రాజస్థాన్ వెళ్తున్న కంటైనర్ లారీకి ఎదురుగా వచ్చి కారును లారీ ఢీకొట్టి దాదాపు 50 మీటర్ల మేర ఈడ్చుకుంటూ పోయింది. ప్రమాద తీవ్రత వల్ల తండ్రి, కొడుకులు అక్కడికక్కడే మృతి చెందారు. తూప్రాన్ డీఎస్పీ యాదగిరి రెడ్డి, రామాయంపేట సీఐ లక్ష్మి బాబు, నార్సింగి ఎస్.ఐ నర్సింలు, చిన్నశంకరంపేట ఎస్.ఐ సుభాష్ గౌడ్ సంఘటనా స్థలానికి చేరుకుని క్రేన్, జేసీబీల సహాయంతో లారీ, కారును వేరు చేసి మత దేహాలను బయటకు తీశారు. పోస్టుమార్టం నిమిత్తం మత దేహాలను రామాయంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అందరితో కలుపుగోలుగా ఉండే నాయకుడి అకాలమతితో తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. తండ్రి, కొడుకుల మతితో మండలంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

అంత్య క్రియల్లో పాల్గొన్న ఎంపీ, ఎమ్మెల్యే

కేతావత్ తౌర్యా నాయక్, అతని కుమారుడు అంకిత్ అంత్యక్రియల్లో మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, మెదక్ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డిలతో పాటు కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గం ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి, బీ.ఆర్.ఎస్ నాయకుడు సోలిపేట సతీష్ రెడ్డి, జెడ్పీటీసీ కష్టా రెడ్డి, ఎంపిపి సబిత, బీ.ఆర్.ఎస్ పార్టీ నార్సింగి మండల అధ్యక్షుడు మైలారం బాబు, చిన్న శంకరంపేట్ మండల అధ్యక్షుడు పట్లోరి రాజు, ఎంపీటీసీ లు వివిధ గ్రామాల సర్పంచులు వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు. తౌర్యానాయక్ మతదేహానికి గులాబీ జెండాతో నివాళులర్పించారు. అంతిమయాత్రలో ఎంపీ పాడె మోశారు.

కాలుష్యకారక కంపెనీలపై చర్యలు తీసుకోవాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు

నవ తెలంగాణ-సంగారెడ్డి

కాలుష్యకారక కంపెనీలపై చర్యలు తీసుకోవాలని, చెరువులను, కుంటలను, మంజీరా నదిని కాలుష్యం నుంచి కాపాడాలని సీపీఐ(ఎం) సంగారెడ్డి జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు డిమాండ్ చేశారు. శనివారం సీపీఎం ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో ఏవోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లాలో కంపెనీల కాలుష్యం వలన చెరువులు, కుంటలు, మంజీరా నది, భూగర్భ జలాలు పూర్తిగా కలుషితమై పోతున్నాయన్నారు. పంటలు దెబ్బతింటున్నాయని, ప్రజలు అనారోగ్యాల బారిన పడుతున్నారని అన్నారు. తక్షణమే కాలుష్యకారక కంపెనీల పైన చర్యలు తీసుకొని చెరువులు, కుంటలు కాపాడాలని అన్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు భారీగా వస్తున్న వర్షపు నీటిలో కాలుష్య వ్యర్థ పదార్థాలు, జలాలు వదులు తున్నారని ఆరోపించారు. జిల్లాలోని జిన్నారం మండలం గడ్డపోతారం అయ్యమ్మ చెరువుపై కెమికల్ కంపెనీ కాలుష్యం వలన అయ్యప్ప చెరువు పూర్తిగా కలుషితమై పోయిందన్నారు. కాజిపల్లి, సుల్తాన్‌పూర్, రుద్రరం, మల్లేపల్లి, బోరపట్ల చెరువులు కూడా పూర్తిగా కలుషితమయ్యాయని తెలిపారు. వ్యర్థ జలాలు నక్కవాగు ద్వారా మంజీరాలో కలుస్తున్నదన్నారు. కొండాపూర్ మండలంలోని టైర్ల పరిశ్రమల కలుషితం వలన పంటలు నాశనం అవుతున్నాయన్నారు. కోహీర్, సదాశివపేట, జహీరాబాద్ మండలాల్లోని కంపెనీల కలుషితం వలన మంజీర, చెరువులు, కుంటలు, బావులు కలుషితమై పోతున్నాయని అన్నారు. తక్షణమే వాటిని రక్షించి ప్రజల ప్రాణాలను కాపాడాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బి. యాదవరెడ్డి,నాయకులు రాజయ్య,నర్సింహ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





తిరుమలాపూర్ ప్రాథమిక పాఠశాల ఆవరణ దుస్థితి



కూలిన ఇల్లు



దౌల్తాబాద్‌లో పీహెచ్‌సీ ఆవరణ దుస్థితి

మణిపూర్ మంటల్లో

మాడి మసయ్యింది
మానవత్వం
తెగల తండ్లాటలు
జాతుల కొట్లాటలు
రిజర్వేషన్ల గొడవలు
భూముల ఆక్రమణలు
రాజకీయ ఎత్తుగడలు
అన్నింటికీ మూలం స్త్రీని
ఆయుధంగా చేసుకున్నారు
స్త్రీని జెండర్ పరంగా
వేధించే మీరు మనుషులేనారా?
జన్మనిచ్చే జననాంగాలను
తడిమి తడిమి చూస్తూ
ఆనందంగా కాళ్లతో
తన్నుతూ
ఒక్కరా ఇద్దరా పదుల
సంఖ్యలో
వేట కుక్కల్లా పడి
మానభంగం చేస్తుంటే
రక్తం చింది భయంతో
కేకలేస్తుంటే
వికృతంగా నవ్వుతూ
రెచ్చిపోయి గంతులేసే
మీరు మనుషులా? మానవ
మృగాలా?
మానభంగాలు
మామూలైనాయి మీకు ?
సామూహిక మానభంగాల
కాలంగా మారింది
మహిళల ఉసురు తీసి
ఊరేగండిరా?
ఈ మచ్చ మణిపూర్ కు
కాదు
సమస్త మహిళల
ఆత్మగౌరవాన్ని మంటగలిపే చర్య
ఈ పాశవిక హత్యాచారం
జరిగింది
మహిళ మానం మీద కాదు
మహిళలంటే గౌరవం లేని
సమాజం మీద
చట్టాలను సరిగ్గా అమలు
చేయలేని ప్రభుత్వం మీద
సిగ్గుతో మేము కాదురా
తలలు దించుకునేది
ఈ చర్యకు కారణమైన ప్రతి
ఒక్కరూ దించండి రా తలలు

– పాశికంటి వెంకట రమణ, కవయిత్రి, ప్రభుత్వ ఉపాధ్యాయురాలు
చేర్యాల, సిద్దిపేట జిల్లా



కాంగ్రెస్ ఓబీసీ జిల్లా చైర్మెన్‌గా మవీన్‌గౌడ్

నవతెలంగాణ-రామచంద్రాపురం

సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఓబిసి చైర్మన్‌గా రామచంద్రాపురం పట్టణానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మవీన్ గౌడ్ నియమితులయ్యారు. రాష్ట్ర ఓబిసి చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ చేతుల మీదుగా మవీన్ గౌడ్ శుక్రవారం సాయంత్రం నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా మవీన్ గౌడ్ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీలో ఉంటూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి బలోపేతానికి కృషి చేశానని అన్నారు. తన మీద నమ్మకంతో జిల్లా ఓబీసీ చైర్మన్ గా నియమించినందుకు రాష్ట్ర కాంగ్రెస్ నాయకత్వానికి, జిల్లా కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. రాబోయే రోజుల్లో ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం మరింతగా కృషి చేస్తానని అన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న మోసాలను ప్రజలకు తెలియజేస్తామని అన్నారు.



విధుల్లో చేరిన ఎస్ఐకి ఘనంగా సన్మానం

నవతెలంగాణ-న్యాల్ కల్

మండలంలోని హద్నూర్ పోలీస్ స్టేషన్ కు బదిలీపై వచ్చిన ఎస్సై పి.రామానాయుడు బాధ్యతలు తీసుకోవడంతో శనివారం మండల యువకులు, నాయకులు మర్యాదపూర్వకంగా ఆయనను కలిసి కు శాలువాతో పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రజలు, నాయకులు శాంతిభద్రతలకు సహకరించాలని కోరారు. సమస్యలుంటే నేరుగా పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించాలని సూచించారు. నాయకులు సయ్యద్ షకీల్, షేక్ షఫీయోద్దీన్, రామతీర్థం సందీప్, మహమ్మద్ ఆసిఫ్, వసీం ఉన్నారు.



సీసీరోడ్డు కోసం వినతి



నవతెలంగాణ- సదాశివపేట

కంబాలపల్లి గ్రామ పరిధిలోని విఫార్మ్ టెక్నోప్యాక్ కంపెనీ యాజమానులు డైరెక్టర్ దిలీప్, ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ రాజ్ థాకూర్ సింగ్‌ను సర్పంచ్ పెద్దగొల్ల శ్రీహరి ఆధ్వర్యంలో ఉపసర్పంచ్, వార్డ్ మెంబర్లు శనివారం కలిసి సీసీరోడ్డు వేయాలని కోరారు. వికారాబాద్ నుండి కంబాలపల్లి గ్రామానికి వెళ్లే పంచాయతీరాజ్ రోడ్డు కంపెనీకి చెందిన భారీ వాహనాల తిరగడంతో గుంతలు ఏర్పడి రాకపోకలకు ఇబ్బంది కలుగుతోందన్నారు. కమాన్ నుండి కంపెనీకి మరలే దారి వరకు సీసీరోడ్డు వేయాలని కోరారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ జాం సుభాష్, వార్డ్ మెంబర్లు గౌండ్ల ఆశోక్ గౌడ్, ఇందూరి కృష్ణ, రిజ్వానా ఖలీల్ పాల్గొన్నారు.

ఎస్సైని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ-హత్నూర

మండల నూతన ఎస్సైగ సుభాష్ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్సై సుభాష్ మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రత పరిరక్షణకు అందరూ సహకరించాలని కోరారు. ఎలాంటి సమస్యలున్నా నేరుగా పోలీస్ స్టేషన్కు వచ్చి తమకు ఫిర్యాదు చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కృష్ణ ముదిరాజ్, కాంగ్రెస్ నాయకులు శేషురెడ్డి, ఆంజనేయులు సందీప్, మల్లేశం, భాస్కర్, నరసింహారెడ్డి, దయాకర్ రెడ్డి, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

వర్షం తగ్గుముఖంతో రైతులకు ఊరట

నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలో మూడు రోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షంతో పొలాల్లో నీరు నిలిచి పత్తి, సోయా పంటలు దెబ్బతింటాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. శనివారం వర్షం కురియకపోవడంతో రైతులకు ఊరట లభించింది. పంటల నష్టం తమ దృష్టికి రాలేదని ఏఓ లావణ్య తెలిపారు.

భార్యను హత్య చేసి భర్త ఆత్మహత్య

నవతెలంగాణ-కంది



సంగారెడ్డి రురల్ పరిధిలోని పోతిరెడ్డిపల్లి చౌరస్తాలో దారుణం చోటు చేసుకుంది. భార్యను హత్య చేసి, అనంతరం తాను ఆత్మహత్య చేసుకున్న సంఘటన కలకలం రేపింది. రూరల్ ఎస్ఐ రాజేష్ నాయక్ తెలిపిన వివరాల ప్రకారం... అల్లం యాదగిరి(36), తన భార్య యశోద(30) ప్లంబర్ పని చేసుకుంటూ పోతిరెడ్డి పల్లిలో నివాసముంటున్నారు. శనివారం తన భార్య గొంతు కోసి హత్య చేశాడు. అనంతరం తాను ఇంట్లో ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

పాడి పశువు మృతి



నవతెలంగాణ-ఝరాసంగం

గత ఐదు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ఎక్కడికక్కడ వర్షపు నీరు చేరింది. నేపథ్యంలో శనివారం మండల పరిధిలోని తుమ్మ న్పల్లి గ్రామంలో పాడి పశువు మృత్యువాత పడింది. ఆవు నుండి వచ్చే పాడిని ఏర్పుల శోభమ్మ కుటుంబాన్ని పోషిస్తూ ఉండేది. దాని విలువ రూ.50 వే లు ఉంటుందని పేర్కొన్నారు. సంఘటన స్థలాన్ని మం డల పశువైద్య అధికారి సునీల్ దత్ పంచనమ నిర్వహించారు. ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు

జోగిపేట ఎస్సైకి సీఐగా పదోన్నతి

నవతెలంగాణ-జోగిపేట



జోగిపేట ఎస్సైగా పని చేస్తున్న సామ్యా నాయక్‌కు సీఐగా పదోన్నతి లభించింది. శుక్రవారం రాత్రి ప్రభుత్వం విడుదల చేసిన జాబితాలో ఆయన పేరు జారీ అయింది. కొంతకాలంగా జోగిపేట ఎస్సైగా సేవలను అందిస్తూ ప్రజల మన్ననలు పొందారు. సీఐగా పదోన్నతి లభించడం పట్ల జోగుపేట ప్రాంతవాసులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

సైబర్ నేరాలతో జాగ్రత్త అవసరం

నవతెలంగాణ-న్యాల్‌కల్ : హద్నూర్ పోలీసులు గంగావార్ చౌరస్తాలో శనివారం సైబర్ నేరాలు, డ్రంక్ అండ్ డ్రైవ్‌పై ప్రజలకు అవగాహన కల్పించారు. మొబైల్ ఫోన్లు పోతే వెంటనే సిఈఐఆర్ ద్వారా మీ సేవలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. రోడ్డుపై డ్రంక్ అండ్ డ్రైవ్ చేసి వాహనాలు నడపరాదన్నారు. సైబర్ నేరాలతో అప్రమత్తంగా ఉండాలన్నారు. ఏఎస్ఐ ఇక్బాల్, రామకృష్ణ మైనోద్దీన్ ఉన్నారు.

పరిశోధన నిరంతర ప్రక్రియ

- జాతీయ రీసెర్చ్ సింపోజియంలో అతిథుల అభిభాషణ

నవతెలంగాణ-పటాన్‌చెరు

పరిశోధన అనేది అభ్యాసం, సమయం.. రెండింటినీ తీసుకునే నిరంతర ప్రక్రియ అని, మంచి పరిశోధకులు నిరంతరం తమను తాము ప్రశ్నలు వేసుకుంటూ, ఆ ప్రక్రియలో తాము ఎక్కడున్నారో మూల్యాంకనం చేసుకుంటారని వక్తలు అభిప్రాయపడ్డారు. ఆర్కిటెక్చర్లో పరిశోధనను పెంపొందించడానికి జూలై 21-22 తేదీలలో 'విద్యార్థుల కోసం నేషనల్ రీసెర్చ్ సింపోజియం'ను గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్, హైదరాబాద్ నిర్వహించింది. ఆర్కిటెక్చర్ కౌన్సిల్ శిక్షణ, పరిశోధన విభాగం డైరెక్టర్ ప్రొఫెసర్ జయశ్రీ దేశ్పాండేబీ పంజాబ్ లోని చిత్కారా విశ్వవిద్యాలయం పరిశోధనా విభాగం డీన్ ప్రొఫెసర్ హర్వీన్ భండారీలు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు పాల్గొ న్నారు. పరిశోధన ప్రక్రియ నిరంతర చక్రమని, ఇది మొత్తం ప్రక్రియను మళ్లీ మళ్లీ తనిఖీ చేయడం, మూల్యాంకనం చేయడం, విశ్లేషించడం, పునరావృతం చేయడంగా వారు అభివర్ణించారు. పరిశోధనా ప్రక్రియ ఆయా అంశాలలో నిపుణులుగా మారడానికి, పత్ర సమర్పణ చేయడానికి, వ్యాఖ్యలు లేదా విశ్లేషణలు రాసే వీలు కల్పిస్తుందన్నారు.ప్రశ్న యొక్క భావాన్ని పెంపొందించడానికి, చదవడం, చర్చను ప్రారంభించడం, దానిని సొంత మాటలలో కూర్చడం, తెలుసుకున్న దాన్ని నేర్పుగా ప్రదర్శించడం, ప్రేక్షకుల ప్రశ్నలకు ప్రతిస్పందించడం వంటి నాలుగు సాధారణ దశలను ప్రొఫెసర్ జయశ్రీ వివరించారు. ఇటువంటి సదస్సులను నిర్వహించాల్సిన ఆవశ్యకత ఎంతో ఉందని, నేర్చుకున్న దానిని ముద్రిత రూపంలో తేవాలని ఆమె సూచించారు. మంచి పత్ర సమర్పణ, అందులోని దశలు, మెళకువలను ప్రొఫెసర్ హర్వీన్ వివరించారు.తొలుత, గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ డైరెక్టర్ ప్రొఫెసర్ సునీల్ కుమార్



అతిథులనుసత్కరించారు. కళ, వాస్తుశిల్పం ద్వారా నగరాల గుర్తింపుబీ నిర్మాణ సంస్కృతి, వారసత్వ నిర్వహణబీ పర్యావరణ సామర్థ్యం, స్థిరమైన భవిష్యత్తుబీ సమకాలీన నిర్మాణ పద్ధతులు, వాస్తుశిల్పంలో వైవిధ్యం వంటి ఇతివృత్తాలతో ఈ సింపోజియంను ఏర్పాటు చేసినట్టు నిర్వాహకురాలు ప్రొఫెసర్ కుర్రి శ్రీ స్రవంతి తెలియజేశారు. కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ సౌపూర్ణి పాల్ వందన సమర్పణ చేశారు. గీతం ఆర్కిటెక్చర్ డీన్ విభూతి సచిదేవ్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.దేశం నలుమూలల నుంచి 15 మంది విద్యార్థులు తమ పరిశోధనా పత్రాలను సమర్పించగా, 13 మంది ఇందులో స్వయంగా పాల్గొని తమ పరిశోధనా ఫలాలు, నైపుణ్యాలను సదస్యులతో పంచుకు న్నారు. పలువురు ఆర్కిటెక్చర్ అధ్యాపకులు, విద్యార్థులు ఇందులో పాల్గొని, తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

సంగారెడ్డి, సదాశివపేట మున్సిపాలిటీలకు నిధులు మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు

నవతెలంగాణ-సంగారెడ్డి



సంగారెడ్డి, సదాశివపేట మున్సిపాలిటీలపై ప్రత్యేక దృష్టి పెట్టి నిధులు మంజూరు చేసిన సీఎం కేసీఆర్, మంత్రులు హరీష్ రావు, కేటీఆర్‌లకు టీఎస్‌హెచ్ డీసీ చైర్మన్ చింత ప్రభాకర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంగారెడ్డి, సదాశివపేట మున్సిపాలిటీలకు టి.యు.ఎఫ్.ఐ.డి.సి నిధులు రూ.20 కోట్ల చొప్పున మంజూరు చేశారని తెలిపారు. సంగారెడ్డి మున్సిపాలిటీకి గతంలో సీఎం కేసీఆర్ ప్రత్యేక నిధులు రూ.50 కోట్లు, టి.యు.ఎఫ్.ఐ.డి.సి నిధులు 10 కోట్లు మంజూరు చేశారని గుర్తు చేశారు. సదాశివపేట మున్సిపాలిటీకి సీఎం కేసిఆర్ ప్రత్యేక నిధులు రూ.25 కోట్లు, టి.యు.ఎఫ్.ఐ.డి.సి రూ.10 కోట్లు మంజూరు చేశారని తెలిపారు. గతంలో సీఎం కేసీఆర్ ప్రత్యేక నిధులు రూ.60 కోట్లతో సంగారెడ్డి మున్సిపాలిటీ శరవేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. దీర్ఘకాలికంగా ఎదుర్కొంటున్న సమస్యలు ఆ నిధులతో పరిష్కారం అయ్యాయన్నారు. పెండింగ్‌లో ఉన్న పనులు, ప్రజలు ఇబ్బంది పడుతున్న అత్యవసరమైన పనులను ఈ నిధుల ద్వారా పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలి

నవతెలంగాణ-సంగారెడ్డి

ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు ఎం.సురేష్, టీఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎల్.వేణుగోపాల్ అన్నారు. శనివారం డీఈఓ వెంకటేశ్వర్లను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని ప్రైవేట్ పాఠశాలలు ఒకే ఫీజు విధానాన్ని కొనసాగించేలా చర్యలు చేపట్టాలని డిఇఓ కు వివరించారు. ఈ సందర్భంగా పిడిఎస్ జిల్లా అధ్యక్షులు ఎం. సురేష్, టి ఎస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎల్.వేణుగోపాలు సంయుక్తంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. అంతేకాకుండా ప్రభుత్వ పాఠశాలలో కనీసం మూత్రశాలలు సబ్జెక్టు సరిపడే టీచర్లు ,వాచ్మెన్లు ,అటెండర్లు పిఈటిలు,లేరు, ప్రహరి గో లేవు, ఎప్పుడో కట్టిన బిల్డింగుల్లో ఎప్పుడు కోలుతాయో తెలియని పరిస్థితుల్లో అంధకారంలో విద్యార్థుల భవిష్యత్తు లు ఉన్నాయి అని అన్నారు. ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలు తమ ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తూ పేద ప్రజల రక్తాలు తాగుతున్నారు అని అన్నారు.ప్రైవేట్ పాఠశాలలు ఒకే ఫీజు విధానాన్ని అమలు అయ్యేలా చర్యలు



చేపట్టాలని పాఠశాలలో గ్రౌండ్ పి ఈ టీ లో లేని పాఠశాలను గుర్తించి వారి గుర్తింపును రద్దు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు జిల్లా ఉపాధ్యక్షులు గంజి హర్షిత్ . డివిజన్ నాయకులు సునీల్ రవి, టి.ఎస్.ఎఫ్ అలెక్స్, అరవింద్, తదితరులు పాల్గొన్నారు.

అరుణాచలానికి ఖేడ్ నుంచి ప్రత్యేక బస్సులు

- డీఎం మల్లేశం

నవతెలంగాణ-నారాయణఖేడ్



అరుణాచల పుణ్యక్షేత్రానికి ప్రత్యేక ప్యాకేజీతో బస్సులు నడపడం జరుగుతున్నదని డీఎం మల్లేశం పేర్కొన్నారు. సంగారెడ్డి డిప్యూటీ రీజినల్ మేనేజర్ దైవాదీనం ఆదేశాల మేరకు సూపర్ లగ్జరీ బస్సు ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అరుణాచలానికి నడుపుతున్నామని తెలిపారు. ఈ నెల 30న రాత్రి 9 గంటలకు ఎంజీబీఎస్ నుంచి బయల్దేరి మార్గమధ్యంలోని దేవస్థానాలు, కాణిపాక వినాయకుడి దర్శనం, నెల్లూరు గోల్డెన్ టెంపుల్ దర్శనం ఉంటుందన్నారు. ఆగస్టు ఒకటిన సాయంత్రం 6 గంటలకు అరుణాచలం నుండి బయలుదేరి ఆగస్టు రెండో తేదీన సాయంత్రం 6 గంటలకు ఎంజీబీఎస్‌కు చేరుకుంటుందన్నారు. ఎంజీబీఎస్ నుంచి ఒకరికి అప్‌అండ్‌డౌన్ హైదరాబాదు నుండి రూ.3600, సంగారెడ్డి నుండి రూ.4 వేలు, నారాయణఖేడ్ నుంచి రూ.4200 చార్జీ ఉంటుందన్నారు. వివరాలకు పాండు పీఆర్ఓ 9441071134, అసిస్టెంట్ మేనేజర్ నర్సింలు 73828 00834, డిపో మేనేజర్ నెంబర్ 9959223170లో సంప్రదించాలన్నారు.

చెరకు రైతుల బకాయిలు ఇప్పిస్తాం

- పరిశ్రమలో ఈ సంవత్సరం గానుగడించేందుకు కృషి
- ఎమ్మెల్యే మాణిక్ రావు

నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ మండలంలోని కొత్తూరు బీ గ్రామ పరిధిలో గల చెరకు పరిశ్రమలో ఈ సంవత్సరం రైతులకు బకాయిలు ఇప్పిస్తామని ఎమ్మెల్యే మాణిక్ రావు అన్నారు. శనివారం సి డి సి చైర్మన్ ఉమాకాంత్ పాటిల్ అధ్యక్షతన సి డి సి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరి సమావేశంలో ఆయన మాట్లాడుతూ పరిశ్రమ యజమాన్యం రైతులకు బాకీ ఉన్న రూపాయలు రూ.12 కోట్ల నుండి ఇటీవలే రూ.మూడు కోట్లను రైతుల ఖాతాలో జమ చేశారని తెలిపారు. త్వరలోనే మిగతా డబ్బులు కూడా రైతులకు ఇప్పించి పరిశ్రమలో క్రషింగ్ ప్రారంభించేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. పరిశ్రమ యజమాన్యానికి ఇప్పటికే ఆర్ఆర్ యాక్ట్ కింద రెండు నోటీసులు ఇవ్వడం జరిగిందన్నారు. కనుక పరిశ్రమ పరిధిలోని ఒక చెట్టు మొక్కను కూడా వారు విక్రయించలేరన్నారు. రాజకీయాలతో కూడుకున్న పలువురు పరిశ్రమను విక్రయించినట్లు దుష్ప్రచారం చేయడం మంచి పరిణామం కాదన్నారు. రైతులు అధైర్యం చెందకూడదన్నారు. ఈ విషయమై పరిశ్రమ యజమాన్యంతో పలు దఫాలుగా జిల్లా అధికారులు మంత్రి హరీష్ రావు సమక్షంలో చర్చలు కూడా జరిపారని అన్నారు.



విలేకరుల సమావేశం నిర్వహిస్తున్నారన్న సమాచారాన్ని తెలుసుకున్న పలువురు కార్మికులు, రైతులు సిడిసి కార్యాలయానికి చేరుకున్నారు. ఎమ్మెల్యేతో పాటు టీఆర్ఎస్ నాయకులతో వాగ్వాదానికి దిగారు. పరిశ్రమను ఎప్పుడు ప్రారంభిస్తారని నిలదీశారు. త్వరలోనే పరిశ్రమను ప్రారంభించేందుకు చర్యలు చేపడతామని నాయకులు సర్ది చెప్పారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్ సిడిసి చైర్మన్ ఉమాకాంత్ పాటిల్ ఆత్మ కమిటీ చైర్మన్ పెంటారెడ్డి నాయకులు నరోత్తం ఢిల్లీ వసంత్ త్ శ్రీనివాస్ రెడ్డి రాములు యాదవ్ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

న్యాయ శాస్త్ర పరిపాలనలో శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-సంగారెడ్డి

న్యాయ శాస్త్ర పరిపాలనలో శిక్షణకు షెడ్యూల్ కులాలకు చెందిన న్యాయ శాస్త్ర పట్టభద్రులైన యువతీ యువకుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు అఖిలేష్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. షెడ్యూల్డ్ కులములకు చెందిన న్యాయశాస్త్ర పట్టబద్రులైన యువతీ యువకులకు జిల్లా లోని పబ్లిక్ ప్రాసిక్యూటర్ / గవర్నమెంటు ఫీడర్ల వద్ద జూనియర్ గా చేర్పించి,మూడు సంవత్సరాల న్యాయశాస్త్ర పరిపాలనలో స్టయిఫండ్ తో కూడిన శిక్షణ ఇప్పించడం జరుగుతుందని తెలిపారు. 2023-24 సంవత్సరానికి గాను ఉమ్మడి మెదక్ జిల్లా ఎస్సీ అభ్యర్థుల కోసం 8 సీట్లు కేటాయించినట్లు పేర్కొన్నారు.అభ్యర్థులు న్యాయశాస్త్రం లో పట్టబద్రులై ఉండాలని, వార్షిక ఆదాయం రూ. రెండు లక్షలకు మించరాదని (మీసేవ నుండి 01-04-2023 తర్వాత పొందినది) తెలిపారు. అభ్యర్థులు కుల, ఆదాయ, నివాస ధృవీకరణ పత్రాలతో, డిగ్రీ, న్యాయ శాస్త్ర విద్య పట్టాలతో, బార్ అసోసియేషన్ రిజిస్ట్రేషన్, ఆధార్ కార్డు, మరియు రేషన్ కార్డు జిరాక్స్ లతో %ఫ్తీజు:7/వశ్రీఖఅస్త్రుఖుఖవజూఖుం.ఎస్త్రస్త.స్త్రశీజ.ఱఅ% వెబ్ సైట్ ద్వార ఆగస్ట్ 5వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఇప్పటి వరకు (02) దరఖాస్తు నమోదైనవని, అర్హులైన అభ్యర్థులు తేది: 5.08.2023 లోపు దరఖాస్తు చేసుకోవాలని ఆయన ఆ ప్రకటనలో కోరారు.

శాంతిభద్రతల పరిరక్షణలో తెలంగాణ పోలీసు దేశానికే ఆదర్శం

- పటాన్‌చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి
- ట్రాఫిక్ పోలీసులకు రేయిన్ కోట్ల పంపిణీ

నవతెలంగాణ-పటాన్ చెరు

శాంతిభద్రతల పరిరక్షణలో తెలంగాణ రాష్ట్ర పోలీసులు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నారని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని ట్రాఫిక్ విభాగంలో పని చేస్తున్న పోలీసులకు ముత్తూట్ ఫైనాన్స్ సంస్థ సహకారంతో సురక్ష సేవా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి చేతుల మీదుగా రేయిన్ కోట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం పోలీసు విభాగంలో సీఎం కేసీఆర్ చేపట్టిన విప్లవాత్మక సంస్కరణలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని అన్నారు. అతి త్వరలో నియోజకవర్గ పరిధిలో పనిచేస్తున్న పోలీసులందరికీ రెయిన్ కోట్లు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ రెడ్డి, ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్ సిఎస్ఆర్ మేనేజర్ యమగాని లక్ష్మీ నారాయణ, రీజనల్ అడ్మిన్ మేనేజర్ శ్రీమతి బిందు, సునీత, సురక్ష సేవా సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కిక్కర గోపీ శంకర్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

వృద్ధురాలికి గమ్యం ఫౌండేషన్ సరుకుల పంపిణీ

నవతెలంగాణ-హత్నూర



మండల పరిధిలోని కాసాల గ్రామానికి చెందిన చెరువుముంగటి మల్లమ్మ వృద్ధాప్యంలో ఎవరు లేక అవస్థలు పడుతున్న విషయం తెలుసుకున్న గమ్యం అసోసియేషన్ అధ్యక్షులు సురేందర్ రెడ్డి నిత్యావసర సరుకులు పంపిణీ చేసినట్లు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక సేవ చేయడంలో ఉన్న తృప్తి మరెక్కడ లేదన్నారు. మానవసేవయే మాధవసేవ దృక్పథంతో గమ్యం అసోసియేషన్ సామాజిక సేవలు ఎప్పుడు ముందుంటుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో పాతూరి రమేష్, అఖిల్, మధుసూదన్, నాగరాజు పాల్గొన్నారు.

హాస్టళ్లను ఆర్డీవో సందర్శించాలి

- కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కోటారి నర్సింలు

నవతెలంగాణ-నారాయణఖేడ్

'సంక్షేమ హాస్టళ్లు, గురుకులాలు, కేజీబీవీ హాస్టళ్లు, హెచ్ఎంఎస్ హాస్టళ్లలో మెనూ అమలు చేయాలని వార్డెన్లకు, ప్రిన్సిపాళ్లను విద్యార్థులు అడిగితే మీరు ఎలా పాస్ అవుతారో చూస్తామని బెదిరింపులకు గురి చేస్తున్నారు. మేస్, కాస్మోటిక్ చార్జీలు పెంచాలి. అద్దె భవనంలో కొనసాగుతున్న హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలి. మౌలిక సదుపాయాలు కల్పించాలి. ప్రవారీ, ఆటస్థలం, బాత్రూం సమస్యలు ఉన్నాయి. వీటి పరిష్కారం కోసం ఆర్డీవో అన్ని హాస్టళ్లను సందర్శించాలి' అని కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కొటారి నర్సింలు డిమాండ్ చేశారు. హాస్టళ్లలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శనివారం ఆర్డీవో



కార్యాలయం ఎదుట కేవీపీఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఇరుకు గదుల్లో విద్యార్థు లు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కెవిపియస్ జిల్లా కమిటి సభ్యులు యస్,గణపతి, సామాజిక సంఘం డివిజ న్ అధ్యక్షులు ఎస్, నరసింహులు ఎ,అరుణ్, నర్సా పూర్ శంకర్,రమేష్, శివానంద్. నవిన్, అంతేశ్వర్, శివ, రాజేందర్, నిఖిల్,బాల్, పాల్గొన్నారు.

మంత్రి హరీశ్‌రావుకు ధన్యవాదాలు

నవతెలంగాణ జహీరాబాద్



జహీరాబాద్ మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.30 కోట్లు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడమెంతో హర్షించదగ్గ విషయమని టీఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్ నామారవి కిరణ్ గుప్తా, మాజీ పట్టణ అధ్యక్షులు మహమ్మద్ యాకూబ్ అన్నారు. నిధుల మంజూరు చేసినందుకు శనివారం రాష్ట్ర ఆర్థిక ఆరోగ్యశాఖ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు హైదరాబాదులోని వారి నివాసంలో మంత్రిని కలిసి జహీరాబాద్ మున్సిపాలిటీ పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నందుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా సీని యర్ నాయకులు నామ రవి కిరణ్ మాట్లాడుతూ జహీరాబాద్ మున్సిపాలిటీ అభివృద్ధికి బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత నేటికీ వివిధ పథకాల ద్వారా రూపంలో రూ.114.5 కోట్లు మంజూరు చేసిందని తెలిపారు. రూ.50 కోట్ల ఎస్‌డీఎఫ్ నిధులు, రూ.30 కోట్లు టి యు ఎఫ్ ఐ డి సి నిధులు మంజూరు చేశారని గుర్తు చేశారు. మాజీ మంత్రి స్వర్గీయ మహమ్మద్ ఫరీదుద్దీన్ మున్సిపాలిటీ అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారన్నారు. పార్లమెంట్ సభ్యులు బీబీ పాటిల్, శాసనసభ్యులు మాణిక్‌రావు జహీరాబాద్ పట్టణం పట్టణం శరవేగంగా అభివృద్ధి చెందేలా కృషి చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో పట్టణ మాజీ అధ్యక్షుడు మహమ్మద్ యాకూబ్, మాజీ కౌన్సిలర్ యూనుస్, బి.ఆర్.ఎస్ పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు రాజా రమేష్ యాదవ్, నరేష్ రెడ్డి పాల్గొన్నారు.

సీఎం ఇచ్చిన హామీని అమలు చేయాలి

- సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎం.యాదగిరి



నవతెలంగాణ-సంగారెడ్డి: గ్రామపంచాయతీ కార్మికులకు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను అమలు చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎం.యాదగిరి అన్నారు. గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సమ్మెలో భాగంగా సీఐటీయూ ఆధ్వర్యంలో శనివారం ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం. యాదగిరి మాట్లాడుతూ 17 రోజులుగా గ్రామపంచాయతీ కార్మికులు సమ్మె చేస్తున్నా ప్రభుత్వ మాత్రం పట్టించుకోకపోవడం చాలా దారుణమన్నారు. గ్రామ పంచాయతీ కార్మికులు అత్యధికులు దళితులు కావడం వల్లే ప్రభుత్వం చర్చలకు పిలవకుండా వివక్ష పాటిస్తోందన్నారు. తక్షణమే గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించి సమ్మెను విరమింపజేయాలన్నారు. గ్రామపంచాయతీ కార్మికులు కరోనా వంటి కష్ట కాలంలో తమ ప్రాణాలను ఫణంగా పెట్టి పల్లెలను పరిశుభ్రంగా ఉంచారని గుర్తు చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం రూ.26 వేలు పెంచాలన్నారు. ముఖ్యమంత్రి వాగ్దానం మేరకు పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలన్నారు. సమస్యలను పరిష్కరించి సమ్మెను విరమింపజేయాలన్నారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ యూనియన్ నాయకులు రాజేష్, మల్లేశం, బిక్షపతి, రాజు, సువర్ణ, మంగ, రాజు పాల్గొన్నారు

మరో నాలుగు నెలల్లో మన ప్రభుత్వమే

- ప్రజల సమస్యలు పరిష్కరిస్తాం
- కాంగ్రెస్ మహిళా నేత త్రిష

నవతెలంగాణ-జోగిపేట

మరో నాలుగు నెలల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడబోతుందని, మన ప్రభుత్వం రాగానే మన సమస్యలు మనమే పరిష్కరించుకుందామని మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర్ రాజనర్సింహ కూతురు త్రిష అన్నారు. శనివారం అందోల్ మండల పరిధిలోని మాసానిపల్లి గ్రామంలో పల్లె పల్లెకు త్రిష కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రజల నుంచి సమస్యలను తెలుసుకున్నారు. ఇంటింటికి తిరుగుతూ వారికి సంబంధించిన సమస్యలను, ఆరోగ్య, కుటుంబ వివరాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో సిసి రోడ్లు, మురికి కాలువలు,



అర్హులైన వారికి పెన్షన్లు రావడంలేదని ఆమె దృష్టికి తీసుకువచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే మీ సమస్యలన్నింటినీ తప్పకుండా పరిష్కరిస్తామని ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పోతగంటి రాణి అశోక్, ఎంపీటీసీ చిన్న జనార్దన్, మండల పార్టీ అధ్యక్షులు శివరాజ్, గ్రామ శాఖ అధ్యక్షులు కృష్ణ, నియోజకవర్గ, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మల్లేశం, ప్రవీణ్, గ్రామ నాయకులు కృష్ణ మోహన్, రాజు పాల్గొన్నారు.

పెంచిన వికలాంగుల పెన్షన్ అమలుకు వెంటనే జీవో విడుదల చేయాలి

నవతెలంగాణ-సంగారెడ్డి

రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులకు పెంచిన రూ.వెయ్యి పెన్షన్ వెంటనే అమలు చేస్తూ జీవో జారీ చేయాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి ఎం.అడివయ్య, ఎన్‌పిఆర్‌డి సంగారెడ్డి జిల్లా గౌరవ అధ్యక్షులు ఎ.మాణిక్యం, జిల్లా అధ్యక్షులు తలారి గోపాల్, జిల్లా కార్యదర్శి ఏం. బస్వరాజు డిమాండ్ చేశారు.

జూన్ 9న మంచిర్యాల జిల్లా కేంద్రంలో జరిగిన బహిరంగ సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు వికలాంగుల పెన్షన్ మరో రూ.వెయ్యి పెంచుతున్నామని, పెంచిన పెన్షన్‌తో కలిపి జూలై నెల నుండి 4016 అమలు చేస్తామని ప్రకటించారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి ప్రకటనతో వికలాంగులు చాలా సంతోష పడినారని, ముఖ్యమంత్రికి పాలాభిషేకలు కూడా చేసినారని అన్నారు. హామీ ఇచ్చి 45 రోజులు గడుస్తున్నా అమలుకు మాత్రం నోచుకోలేదన్నారు. జూలై నెలలో ఇచ్చే పెన్షన్లు పెరిగిన పెన్షన్ వర్తింపజేస్తామని ప్రకటించి, ఇప్పటి వరకు ఎందుకు జీవో విడుదల చేయలేదని ప్రశ్నించారు. పెంచిన పెన్షన్ అమలుకు జీవో విడుదల చే యకపోవడమంటే వికలాంగులను మోసం చేయడమే తప్ప మరొకటి కాదన్నారు. తక్షణమే జీవో విడుదల చేసి ముఖ్యమంత్రి వికలాంగులకు ఇచ్చిన హామీ నిలబెట్టు కోవాలన్నారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేస్తామని హెచ్చరించారు.

నిరుపేద కుటుంబానికి చేయూత

నవతెలంగాణ మనూర్

మండలంలోని బొరంచ గ్రామానికి చెందిన నిరుపేద గున్నుబీకి ఉదయ్ ఫౌండేషన్ తరపున శనివారం సహాయం చేశారు. పూటగడుపని నిరుపేదలకు చేయూత నివ్వడం కోసం ట్రస్టు ఆధ్వర్యంలో అనేక రకాల సేవ చేస్తున్నట్లు ట్రస్ట్ సభ్యులు తెలిపారు. గున్నుబీకి నెలకు సరిపడా నిత్యావసర సరుకుల పంపిణీ చేశారు. ట్రస్ట్ చెర్మెన్ పీ నరేందర్ రుక్మిణీ రెడ్డి సూచన మేరకు మైకొడ్ గ్రామ యువజన సంఘం నాయకులు గున్ను బీకి అందజేశారు. కార్యక్రమంలో రాజు మల్లేష్ సంతోష్ తదితులున్నారు



అంకితభావంతో పనిచేస్తే గుర్తింపు

నవతెలంగాణ-న్యాల్‌కల్



హద్నూర్ పోలీస్ స్టేషన్‌లో నాలుగు సంవత్సరాలుగా హెడ్ కానిస్టేబుల్ పుండరీకం విధులు నిర్వహించి నారాయణఖేడ్ స్టేషను కు బదిలీ అయ్యారు. జహీరాబాద్ రూరల్ సీఐ నోముల వెంకటేష్, ఎస్సై రామనాయుడు, సిబ్బంది, మండల నాయకులు హెడ్ కానిస్టేబుల్ పుండరీకంను శనివారం శాలువా, పూలమాలతో సన్మానించి ఘనంగా వీడ్కోలు పలికారు. నాయకులు సయ్యద్ షకిల్, సందీప్, పోలీసులు సుధాకర్, రాజు, సంగమేష్, బీజేపీ నాయకులు ఉన్నారు.

సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసీని అందజేసిన ఎమ్మెల్యే



నవతెలంగాణ -పాపన్నపేట

సీఎం రిలీఫ్ ఫండ్ ఆపత్కాలంలో అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో రూ.3 లక్షల విలువ గల ఎల్ఓసి చెక్కును బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆపత్కాలంలో నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడంలో సీఎంఆర్ఎఫ్ అండగా నిలుస్తుందన్నారు. పాపన్నపేట మండలం గాంధారిపల్లి గ్రామానికి చెందిన యం. శ్రీనివాస్ తండ్రి శివయ్యకు వైద్య చికిత్స కోసం హైదరాబాదులోని నిమ్స్ హాస్పిటల్‌కు సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ.3 లక్షలు విలువైన ఎల్ఓసిని మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, పాపన్నపేట మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్ రెడ్డి, నాయకులు సాయిరెడ్డి, రాగి అశోక్, మధుసూదన్ రావు, మల్లేశం తదితరులు ఉన్నారు.

17వ రోజుకు చేరిన గామపంచాయతీ కార్మికుల సమ్మె



నవతెలంగాణ-నిజాంపేట

గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె శనివారం నాటికి 17వ రోజుకు చేరుకున్నా ప్రభుత్వం స్పందించడం లేదని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ప్రతిరోజు ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు గ్రామాలలోని చెత్తాచెదారాన్ని శుభ్రం చేస్తున్నామని, తమ శ్రమను గుర్తించి ప్రభుత్వం తగిన న్యాయం చేయాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ, గరుగుల యేసు కారోబార్ రమేష్ భత్తుల రాములు, మల్లేశం, రవి, తదితరులు పాల్గొన్నారు.

రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో టార్పాలిన్‌ల పంపిణీ



నవ తెలంగాణ-మెదక్ టౌన్

మెదక్ పట్టణంలోని గోల్కొండ వీధిలోని ఎస్సి కాలనీని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బృందం పరిశీలించారు. రాష్ట్ర అధ్యక్షులు తమిళిసాయి సౌందర్ రాజన్, జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదేశానుసారం గత ఆరు రోజుల్లో కురిసిన వర్షాలకు ఆరు పెంకుటిల్లు, గుడిసెలు చెడిపోయి, వర్షం నీరు కురుస్తున్నందువల్ల బాధితులను పరామర్శించారు. ఉదయం రెడ్ క్రాస్ సభ్యులు ప్రభురెడ్డి, 13 వ వార్డ్ కౌన్సిలర్ సులోచన ప్రభురెడ్డి అక్కడి వారి పరిస్థితి వివరించగా మంచి క్వాలిటీతో కూడుకున్న టార్పాలిన్ షీట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ మెదక్ శాఖ చైర్మన్ రాజశేఖర్ రెడ్డి, కార్యదర్శి సుభాష్ చంద్ర బోస్, కోశాధికారి డిజి శ్రీనివాస్ శర్మ, మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు దేమే యాదగిరి, ప్రభు రెడ్డిలు, వార్డు సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

25న ఎమ్మార్పీఎస్ జిల్లా సమావేశాన్ని విజయవంతం చేయాలి



నవ తెలంగాణ-హవేలీ ఘనపూర్

ఎస్సీల ఏబీసీడీ వర్గీకరణ సాధనలో భాగంగా కేంద్ర ప్రభుత్వంపై మాదిగలు ధర్మ యుద్ధ పోరాటం చేయాలని ఎమ్మార్పీఎస్ మెదక్ జిల్లా ఇన్చార్జ్ లింగంపల్లి శ్రీనివాస్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఈ నెల 25న మెదక్ జిల్లా సన్నాహక సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని మాదిగలు చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతంగా చేయడంలో ప్రతి ఒక్కరు మాదిగలు ముందుండాలని, ఎస్సి ఏబిసిడి ద్వారానే మాదిగలకు విద్య, ఉద్యోగ రంగాలలో న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ మహిళా విభాగం రాష్ట్ర నాయకురాలు లతా మాదిగ , ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మురళి, మలిశెట్టి రవి, ఎంఆర్పిఎస్ మండల నాయకులు పద్మారావు, దేవయ్య, మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీఎల్ఓ, సూపర్వైజర్లకు సామర్థ్యం పెంపుపై శిక్షణ



నవతెలంగాణ-వెల్దుర్తి

జిల్లా కలెక్టర్ ఆదేశాలనుసారం ఆర్డీవో పర్యవేక్షణలో తహసిల్దార్ నాగవర్ధన్ అధ్యక్షతన శనివారం బిఎల్ఓ, సూపర్వైజర్లకు సామర్థ్యం పెంపుపై శిక్షణ ఇచ్చారు. ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో లక్ష్మీనారాయణ, సత్యనారాయణలు బీఎల్ఓ, సూపర్‌వైజర్లకు శిక్షణ ఇచ్చారు. 18 సంవత్సరాలు నిండిన వారికి ఫామ్ 6 ద్వారా ఓటును నమోదు చేసుకోవచ్చన్నారు. ఆధార్ కార్డును లింకు చేసుకోకుండా ఉంటే లింకు చేసుకోవచ్చని సూచించారు. ఇంటింటికి తిరిగి ఓటర్ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు జయభారత్ రెడ్డి దన్ సింగ్ యాదగిరి ప్రసాద్ అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

తౌర్య నాయక్ మృతి పట్ల ఎమ్మెల్సీ సంతాపం

నవతెలంగాణ-హవేలీ ఘనపూర్

నార్సింగ్ మండలం వల్లూరు గ్రామం వద్ద జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో నార్సింగి మండల బీఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షుడు, సొసైటీ మాజీ చైర్మన్ తౌర్య నాయక్, ఆయన కుమారుడు అంకిత్ మరణించడంపై ఎమ్మెల్సీ శేరిసుభాష్ రెడ్డి శనివారం ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. తౌర్య నాయక్ నార్సింగి మండలంలో బీఆర్ఎస్ పార్టీకి విశేషంగా సేవలందించారని, నిరుపేద కుటుంబంలో పుట్టి మండల పార్టీ అధ్యక్షుడి స్థాయికి ఎదిగారని, నార్సింగి సొసైటీ ఎదుగుదలకు సొసైటీ చైర్మన్‌గా సేవలందించారని ఎమ్మెల్సీ గుర్తు చేశారు. తౌర్యనాయక్ ఆత్మకు శాంతి కలగాలని, వారి కుటుంబానికి భగవంతుడు మనోస్థైర్యం కల్పించాలని ప్రార్థిస్తున్నట్లు ఎమ్మెల్సీ శేరి పేర్కొన్నారు.

సంగారెడ్డిలో అదృశ్యమైన ఝార్ఖండ్ వాసి



నవతెలంగాణ సంగారెడ్డి

ఝార్ఖండ్ రాష్ట్రం గుతుహాతు గ్రామానికి చెందిన బల్దేర్ పహన్ (39) ఈ నెల 15న రాత్రి 11 గంటలకు తన గ్రామం నుంచి సంగారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీలో కూలి పనికి వచ్చాడు. అదే రాత్రి భోజనం చేసి పడుకొని అర్ధ రాత్రి 2.30 గంటల ప్రాంతంలో కాలకృత్యాలకు బయటకు వెళ్లి తిరిగి రాలేదు. ఆచూకీ తెలిసినవారు పట్టణ పోలీస్ స్టేషన్ 08455-276333 లేదా 8712656718 ఫోన్ నంబర్లకు సమాచారం అందించాలని సీఐ శ్రీధర్ రెడ్డి సూచించారు.

పరిసరాల పరిశుభ్రతను నిర్లక్ష్యం చేయవద్దు

మండలంలో ఆకస్మిక తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్ గరిమా అగర్వాల్



నవతెలంగాణ-కోహెడ

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు గ్రామపంచాయతీ సిబ్బంది నిర్లక్ష్యం చేయవద్దని అడిషనల్ కలెక్టర్ గరిమా అగర్వాల్ అన్నారు. శనివారం మండల కేంద్రంతో పాటు మండలంలోని ధర్మసాగర్‌పల్లి, తీగలకుంటపల్లి, వింజపల్లి, ఎర్రగుంటపల్లి గ్రామాలలో ఆమె ఆకస్మిక తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పల్లెప్రకృతి వనాలను, నర్సరీలను, క్రీమిటోరియంలను సందర్శించారు. అలాగే గ్రామంలో మొక్కల పెంపకాన్ని మరింత తొందరగా పూర్తి చేయాలని, రోడ్డుకు ఇరువైపుల చెట్లను నాటేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. క్రీడా ప్రాంగణాలకు బోర్డులు ఏర్పాటు చేయాలని సంబంధిత పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అలాగే పాఠశాల నిర్వాహణ, పారిశుద్ధ్యం పనితీరు పట్ల ఆమె హర్షం వ్యక్తం చేశారు. వర్షాకాలంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వీధులతో పాటు ఇంటి చుట్టు పరిసరాలను, వ్యక్తి గత పరిశుభ్రతను తప్పక పాటించాలన్నారు. ఆమెవెంట జెడ్పీ సీఈవో రమేష్, డీపీవో దేవకి, డీఎల్పీవో, డీఈ సదాశివ, ఎంపీడీవో మధుసూదన్, ఎంపీవో సురేష్, ఏఈ మజీద్, సర్పంచ్ పేర్యాల నవ్య దేవేందర్‌రావు, ఫ్యాక్స్ చైర్మన్ పేర్యాల దేవేందర్‌రావు, ఆయా గ్రామాల ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శిలు దేవేందర్, రాము, రాధ, పాల్గొన్నారు.

ఆక్రమణదారుల నుండి ప్రభుత్వ భూమిని కాపాడాలి



నవతెలంగాణ-మద్దూరు

దూల్మిట్ట మండలంలోని జాలపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల స్థలం ఆక్రమణకు గురైందని. ఆక్రమణదారుల నుంచి ప్రభుత్వ భూమిని గుర్తించి స్థలాన్ని కాపాడాలని కోరుతూ.గ్రామ సర్పంచ్ సర్పంచుల ఫోరం మండల అధ్యక్షురాలు చొప్పరి వరలక్ష్మి సాగర్ శనివారం తహసిల్దార్ గోపాల్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2008 సంవత్సరంలో మూడు ఎకరాల 12 గుంటల భూమిని ప్రైవేటు వ్యక్తులను వద్ద కొనుగోలు చేసి తహశీల్దార్ పేరున రిజిస్ట్రేషన్ చేయించినట్లు ఆమె తెలిపారు.సదరు భూమిని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం ప్రభుత్వం కేటాయించినట్లు తెలిపారు.ఈ భూమిని కొంతమంది ఆక్రమించుకున్నారని భూమిని పూర్తిస్థాయిలో సర్వే చేసి హద్దులు ఏర్పాటు చేయాలని ఆమె కోరారు. అదేవిధంగా జాల పెల్లి గ్రామంలో పంపిణీకి సిద్ధంగా ఉన్న 14 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఎస్సీలకు ప్రాధాన్యతను ఇచ్చి అధికంగా కేటాయించాలని కోరుతూ ఏడవ వార్డు సభ్యురాలు లింగాల లతా సాగర్ ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ మాజీ డైరెక్టర్ బాలయ్య.పాల్గొన్నారు

సాగు.. జోరు..!

- వానకాలం వ్యవసాయ పనుల్లో రైతున్నలు బిజీబిజీ
- ట్రాక్టర్లు, కూలీలకు పెరిగిన డిమాండ్
- ఎడతెరిపి లేని వర్షాలతో పరవళ్లు తొక్కుతున్న వనదుర్గా ప్రాజెక్ట్
- కొల్చారం మండలంలో 22 వేల ఎకరాల్లో పంటల సాగు
- అత్యధికంగా 19వేల ఎకరాల్లో వరిపంట, 1200 ఎకరాల్లో పత్తి సాగు





నవతెలంగాణ-కొల్చారం

సమృద్ధిగా కురుస్తున్న వర్షాలు.. అలుగులు పారుతున్న చెరువులు, కుంటలు, పరవళ్లు తొక్కుతున్న ఏడుపాయల వనదుర్గా ప్రాజెక్టు. దీంతో వానకాలం వ్యవసాయ పనులు జోరందుకున్నాయి. చెరువులు, కుంటల్లోకి చేరుతున్న నీటితో సాగుపై అన్నదాతల్లో ఆశలు చిగురిస్తున్నాయి. పలుచోట్ల రైతులు దుక్కిదున్ని సాగుకు సిద్ధపడుతుండగా, మరికొన్ని గ్రామాల్లో వరినాట్లు వేస్తున్నారు. కొల్చారం మండలంలో 21 గ్రామ పంచాయతీలు ఉండగా ఈ ఏడాది సాధారణ సాగు విస్తీర్ణం 22 వేల ఎకరాలు అంచనా వేస్తుండగా, ఇప్పటి వరకు 15 వేల ఎకరాల్లో వివిధ పంటలు సాగుచేశారు. అత్యధికంగా 10 వేల ఎకరాల్లో వరినాట్లు, 12 ఎకరాల్లో పత్తి పంట వేశారు. ఈ ఏడాది వర్షాలు ఆలస్యంగా కురవడంతో ప్రస్తుతం కురుస్తున్న వర్షాలతో మరో 10 వేల ఎకరాలు పెరగొచ్చని అధికారులు భావిస్తున్నారు.

పెరుగుతున్న సాగు ఖర్చులు..

మండలంలో వరి సాగు పనులు కొనసాగుతున్న నేపథ్యంలో పొలాలను దున్నడానికి ట్రాక్టర్లు, నాట్లు వేయడానికి కూలీలకు తీరిక లేకుండా పని లభించనున్నది. జూలై మొదటి వారంలో ఒకేసారి సాగు పనులు ప్రారంభం కావడంతో ట్రాక్టర్ల యజమానులతో, ఇటు కూలీలతో ముందుగానే రైతులు ఒప్పందాలు చేసుకుంటున్నారు. పెట్రోల్, డీజిల్ ధరలు పెరగడంతో గతేడాదితో పోలిస్తే సాగు ఖర్చు మరింతగా పెరుగనున్నది. దీంతో రైతులపై భారం ఎక్కువ కావడంతో ఆందోళన చెందుతున్నారు. గతేడాది పొలం దున్నడానికి ట్రా క్టర్‌కు గంటకు రూ.1200 ఉండగా ఇప్పుడు రూ.1400 తీసుకుంటున్నారు. నాట్లు వేసే కూలీలకు గతేడాది రూ.350 కూలీ ఉండగా, ప్రస్తుతం రూ.400 నుంచి 500 వరకు పెరిగింది. దీంతో రైతులు ఇతర జిల్లాలు, పక్క రాష్ట్రాల నుంచి కూలీలను రప్పించుకొని నాట్లు వేసుకోడానికి సిద్ధమవుతున్నారు.

ఎరువుల గురించి ఆందోళన పడొద్దు



మండలంలో వరి నాట్లు మొదలయ్యాయి. రైతులు ఎరువుల గురించి ఆందోళన చెందొద్దు. యూరియాతో పాటు పాస్పెట్ ఎరువులు అన్ని సొసైటీల్లో, ఆగ్రోస్ కేంద్రాల్లో అందుబాటులో ఉన్నాయి. యూరియాను అవసరం బట్టి తీసుకెళ్లాలి. మండలంలో ఇప్పటి వరకు యూరియా 324 మెట్రిక్ టన్నులు, డిఏపి 38 మెట్రిక్ టన్నులు, కాంప్లెక్స్ 287 మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉంది.

– స్వేతకుమారి, మండల వ్యవసాయ శాఖ అధికారి, కొల్చారం

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి



నవతెలంగాణ-మెదక్

ప్రజా సంక్షేమమే బీఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత నాలుగు, ఐదు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయని, ఈ విషయంలో అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మెదక్ నియోజకవర్గంలో ఎవరికి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఇబ్బందులు ఉన్న చోట తక్షణ చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. మెదక్ జిల్లా కేంద్రంలో లోతట్టు ప్రాంతాల్లో నిలిచిన నీటిని ఎంఎన్ కెనాల్‌లోకి డైవర్ట్ చేయడం జరిగిందన్నారు. పలు చోట్ల ఇబ్బందికరంగా ఉన్న డ్రైనేజీలు అధికారుల సహకారంతో నీటిని డైవర్ట్ చేయడం జరిగిందన్నారు. మెదక్ లో లోతట్టు ప్రాంతాల్లో నీరు నిల్వకుండా శాశ్వత పరిష్కారం చూపుతామని స్పష్టం చేశారు. అదేవిధంగా కూలిన ఇళ్లను పరిశీలించడం జరుగుతుందని, పాత ఇళ్లలో ఉండకూడదని ఆదేశించారు. అలాగే పాత తూములను, బ్రిడ్జిలను, సరి చేయమని ఆదేశించినట్లు తెలిపారు. అదేవిధంగా మలేరియా, డెంగ్యూ వంటి సీజనల్ వ్యాధులపై సమీక్షించినట్లు తెలిపారు. మెదక్ నియోజకవర్గంలో ఏడు డెంగ్యూ కేసులు వచ్చాయని, పూర్తిస్థాయి చికిత్స అందించడం జరుగుతుందన్నారు. మెదక్ పట్టణంలోని జిల్లా ఆసుపత్రిలోని డయాలసిస్ కేంద్రంలోకి నీళ్ళు రావడంతో కొత్త భవనంలోకి మార్చాలని ఆదేశించినట్లు తెలిపారు. అలాగే వరుస వర్షాలతో పంట పొలాలకు నష్టం జరిగితే పరిశీలించమని చెప్పడం జరిగిందని, ప్రజాప్రతినిధులు, అధికారులు అప్రమత్తంగా ఉండి సహాయక చర్యలు చేపట్టాలని సూచించడం జరిగిందన్నారు.

మున్సిపాలిటీల అభివృద్ధికి నిధులు

మెదక్ మున్సిపాలిటీకి రూ. 20 కోట్లు, రామాయంపేట మున్సిపాలిటీ అభివృద్ధికి రూ. 20 కోట్లను మంజూరు చేసిన పురపాలక శాఖ మంత్రి కేటీఆర్‌కు, సహకరించిన మంత్రి హరీశ్‌రావుకు ధన్యవాదాలు తెలియజేశారు. రెండు మున్సిపాలిటీలలో అవసరం ఉన్న చోట ఔట్ లెట్స్, డ్రైన్స్, సీసీ రోడ్స్ మరమ్మతులు మిషన్ భగీరథ ద్వారా ధ్వంసమైన రోడ్లను తక్షణమే మరమ్మతులు చేయాలని కోరారు. ఎంఎన్ కెనాల్ పొంగిపొర్లడం వలన సాయినగర్ కాలనిలో వరద నీళ్లు వచ్చాయని వచ్చే సంవత్సరం నాటికి కాలనీలోకి నీరు రాకుండా శాశ్వత పరిష్కారం చేసేలా చర్యలు చేపడతామన్నారు. వర్షాకాలం వ్యాధులు ప్రజలే అవకాశం ఉన్నందున పరిసరాలను ప్రజలంతా పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. మెదక్ పట్టణంలో నాయక్ చెరువు ప్రమాద హెచ్చరిక ఉందని వెంటనే తక్షణ చర్యలు చేపట్టాలని ఇరిగేషన్ అధికారులకు సూచించారు. చెరువులు కుంటలు తూములు డ్యామేజ్ ఉంటే ఇరిగేషన్ అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. పాత ఇండ్లలో ఎవరు ఉండకూడదని కూలిపోయే ప్రమాదం ఉంటుందని సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని కోరారు. అలాగే కూలిపోయిన ఇళ్లకు తక్షణమే ఇల్లు నిర్మించుకోవడానికి రూ. 3 లక్షలను మంజూరు చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో మెదక్ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రాగి అశోక్, కౌన్సిలర్ జయరాజ్, మెదక్ ఆత్మ కమిటీ చైర్మన్ అంజగౌడ్, రైతుబంధు అధ్యక్షులు కిష్టయ్య, నాయకులు గడ్డమీది కృష్ణ గౌడ్, లింగ రెడ్డి తదితరులు ఉన్నారు.

మెదక్‌ను ప్లాస్టిక్ రహిత పట్టణంగా తీర్చిదిద్దుదాం

- మున్సిపల్ చైర్మన్ తొడుపునూరి చంద్రపాల్



నవ తెలంగాణ-మెదక్ టౌన్

ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా మట్టిలో కలిసిపోయే బయోప్రొడక్ట్స్ క్యారీ బ్యాగులు వాడాలని మునిసిపల్ చైర్మన్ తొడుపునూరి చంద్రపాల్ అన్నారు. శనివారం పురపాలక సంఘ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఏఐసీఎంటి బయో ప్రొడక్ట్స్ వారితో సమావేశం ఏర్పాటు చేసి పట్టణంలోని ప్రత్యేక వాణిజ్య వ్యాపార సముదాయ యజమానులతో ప్లాస్టిక్ బదులుగా మొక్కజొన్న, గంజి తదితరాల బయో ప్రొడక్ట్స్‌తో మట్టిలో కలిసిపోయే క్యారీ బ్యాగులను వినియోగించాలని వాణిజ్య వ్యాపార సముదాయ యజమానులకు సూచించారు. పట్టణాన్ని ప్లాస్టిక్ రహిత పట్టణంగా తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. పట్టణంలో ఎవరైనా నిషేధించిన ప్లాస్టిక్ ను వాడినట్లయితే వారిపై భారీ జరిమానా విధించి ట్రేడ్ లైసెన్స్ రద్దుచేసి షాపులను మూసి వేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరెళ్ళ మల్లికార్జున్ గౌడ్, కౌన్సిలర్ అవారి శేఖర్, మునిసిపల్ కమిషనర్ ఎస్వి జానకిరామ్ సాగర్, శానిటరీ ఇన్స్పెక్టర్ మహేష్, మెప్మా టిఎంసి సునీత, ఏఐసిఎంటి మేనేజర్ జాలి, లక్ష్మీ, జవాన్లు, పట్టణ వర్తకవాణిజ్య వ్యాపారులు పాల్గొన్నారు.

పంట పొలాల్లో నుంచి నీటిని తొలగించాలి

- జిల్లా వ్యవసాయాధికారిణి ఆశాకుమారి

నవతెలంగాణ-మెదక్

గత ఐదు రోజులుగా భారీ వర్షాలు కురిసిన నేపథ్యంలో జిల్లాలోని అన్నదాతలు అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా వ్యవసాయాధికారిణి ఆశాకుమారి అన్నారు. శనివారం కలెక్టరేట్ లోని తన కార్యాలయంలో మాట్లాడుతూ రైతులు ఆయా మండలాల్లోని మండల వ్యవసాయాధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారుల సహకారం తీసుకోవాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా భారీ వర్షాలు కురుస్తున్నందున ముఖ్యంగా వర్షాధార పంటలైన పత్తి, కంది, మొక్కజొన్న , జొన్న, వరి పంటలను సాగు చేస్తున్న రైతులు తమ పొలాల్లో నీరు అధికంగా నిలువ ఉన్న పరిస్థితులు ఉంటే వెంటనే నీటిని బయటకు పంపించే విధంగా అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. అలాగే నీరు అధికంగా నిలువ ఉన్న, అధికంగా తేమ ఉన్న పంటలో ఎరువులను వేయకుండా ఉండాలని సూచించారు. ప్రస్తుత సమయంలో పంటలకు ఎరువులు అందవని, ఎరువుల వేడికి చిన్న మొక్కలు చనిపోయే ప్రమాదం ఉంటుందన్నారు. అలాగే వరి, కూరగాయల నారుమడులల్లో సైతం నీరు నిల్వకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.

నవతెలంగాణ-నిజాంపేట

మెట్ట పంటలైన పత్తి, కంది వంటి పంటలకు పొలాల్లో నీరు నిలువ ఉండటం వల్ల నష్టం కలిగిస్తుందని మండల వ్యవసాయ అధికారి సతీష్ అన్నారు. పంట పొలాల్లో నీరు నిలువ ఉండనీయకుండా, మురుగు నీరు బయటకి వెళ్ళేలా ఏర్పాటు చేసుకోవాలన్నారు. నీరు నిలువ ఉన్నట్లయితే పత్తి, కందిలో వడలపోయే తెగులు వస్తుందన్నారు. ఆకులపై మచ్చలు కనిపిస్తే వెంటనే కార్బెండిజియం 1 గ్రా./లీ కలిపి పిచికారి చేసుకోవాలన్నారు.

డయాలసిస్ రోగులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

- కలెక్టర్ రాజర్షి షా





నవతెలంగాణ-మెదక్

మెదక్ ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ కేంద్రాన్ని ఇబ్బందులు లేని భవనంలోకి మార్చాలని కలెక్టర్ రాజర్షి షా పేర్కొన్నారు. శనివారం జిల్లా ఆసుపత్రిలోని డయాలసిస్ కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా డయాలసిస్ కేంద్రాన్ని పూర్తిగా పరిశీలించారు. ఈ సందర్భంగా డయాలసిస్‌కు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. మెదక్ జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నందున జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలోని డయాలసిస్ కేంద్రాన్ని అన్ని సౌకర్యాలు ఉండే మరో భవనంలోకి మార్చాలని, ఈ విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం చేయరాదన్నారు. అనంతరం ప్రభుత్వాసుపత్రిలో డయాలసిస్ చేసుకొంటున్న పేషెంట్లకు వైద్యం అందుతున్న తీరును స్వయంగా అడిగి తెలుసుకొన్నారు. అలాగే డయాలసిస్ కేంద్రంలో ఎంత మంది వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉన్నారు, వారి సమయాలను, తదితర వివరాలపై అక్కడే ఉన్న సిబ్బందితో అడిగి తెలుసుకున్నారు.

ఇండ్లు కూలిన బాధితులను ప్రభుత్వపరంగా ఆదుకుంటా

- మెదక్ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి



నవతెలంగాణ-హవేలీఘనపూర్

వర్షాల వల్ల ఇల్లు కూలిపోయిన బాధితులను ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని మెదక్ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి అన్నారు. శనివారం హవేలీ ఘనపూర్ మండలం కూచన్ పల్లిలో వర్షాలకు కూలిన మంగలి శ్రీహరి, సాలె వెంకటి ఇళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాధితులను ప్రభుత్వం తరపున అన్ని రకాలుగా ఆదుకుంటామని భరోసా కల్పించారు. రెవెన్యూ అధికారులు ఇల్లు కూలిపోయిన వారి జాబితా తయారు చేసి వారికి నష్టపరియం చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. ఆమె వెంట బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాప సాయిలు, బీఆర్ఎస్ వి రాష్ట్ర నాయకులు పడాల సతీష్ మండల బీఆర్ఎస్ మండల అధ్యక్షులు అంజగౌడ్, కుచన్ పల్లి సర్పంచ్ దేవా గౌడ్, మాజీ ఉప సర్పంచ్ భయన్న, గ్రామ బీఆర్ఎస్ నాయకులు రేఖమయ్య కిష్టా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ సైకిల్ యాత్రకు ఘన స్వాగతం





నవతెలంగాణ-దుబ్బాక

దుబ్బాక పట్టణ కేంద్రంలో పీజీ కళాశాలతో పాటు పాలిటెక్నిక్ కళాశాలను ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి దాసరి ప్రశాంత్ డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఈ నెల 18న మొదలైన 'సైకిల్ యాత్ర' శనివారం దుబ్బాక పట్టణ కేంద్రానికి చేరింది.ఈ సందర్భంగా వారికి ఐద్వా సిద్దిపేట జిల్లా అధ్యక్షురాలు సింగిరెడ్డి నవీన, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు సాధిక్ పూలమాలలు వేసి ఘన స్వాగతం పలికారు. ఎస్ఎఫ్ఐ సైకిల్ యాత్ర సభ్యులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దాసరి ప్రశాంత్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసిందని, మన ఊరు మనబడి పేరుతో గొప్పలు చెప్పుకుంటున్నారే తప్ప నేటికీ అందులో సరైన విద్య బోధన, సౌకర్యాలు కల్పించడం లేదని విమర్శించారు. ఇక్కడి బీసీ, మైనార్టీ హాస్టల్లల్లోని విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడం లేదని, వారికి సరైన మరుగుదొడ్లు, స్నానపు గదులు సరిగా లేక,ఫ్యాన్లు పనిచేయక దోమలతో తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని ఆరోపించారు. సొంత భవనాల్లేక హాస్టల్ విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నాల్గు జతల యూనిఫాంలను అందించకపోవడం బాధాకరమన్నారు. అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న 'స్కాలర్షిప్‌లు, ఫీజు రియంబర్స్మెంట్' నిధులను వెంటనే విడుదల చేస్తారని' ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు అరవింద్, నాయకులు ప్రశాంత్, స్వామి, శేఖర్, యాత్ర బృందం సభ్యులు పాల్గొన్నారు.



విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-మిరు దొడ్డి

విద్యారంగ సమస్యలు, సంక్షేమ హాస్టల్లో నెలకొన్న సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు అరవింద్, కార్యదర్శి దాసరి ప్రశాంత్‌లు అన్నారు. శనివారం ఎస్ఎఫ్ఐ సైకిల్ యాత్ర మిరుదొడ్డి మండలానికి చేరుకుంది. అనంతరం కస్తూర్బా గాంధీ పాఠశాలను వారు సందర్శించి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో యూనివర్సిటీతోపాటు లా కాలేజ్‌ను కూడా ఏర్పాటు చేయాలన్నారు. హాస్టల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు హాస్టల్లో చదువుతున్న విద్యార్థులకు మెస్ చార్జీలతో రూ.3900తో పాటు కాస్మోటిక్ చార్జీలు రూ.500 ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేజీబీవీలో పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగాలను క్రమబద్ధీకరణ చేయాలన్నారు. మన ఊరు మనబడి కార్యక్రమాన్ని ప్రతి పాఠశాలకు వర్తింపజేసేలా ప్రభుత్వం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి మండలానికి ఒక జూనియర్ కళాశాలతో పాటు మోడల్ స్కూల్ హాస్టల్ లో ప్రత్యేక అధికారులు నియమించాలన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఆముదాల రంజిత్ రెడ్డి ,కొండం సంజీవ, జిల్లా సహాయ కార్యదర్శి నాచారం శేఖర్ ,సంతోష్ జిల్లా నాయకులు ప్రశాంత్ తడూరి భరత్, మధు, ప్రవీణ్ ప్రవీణ్ ,సాదిక్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలను పట్టించుకోని ప్రభుత్వం



- బీఎస్ఆర్‌కెఎస్ రాష్ట్ర అధ్యక్షులు కామెళ్ళ ఐలయ్య.

నవతెలంగాణ-గజ్వేల్ : తెలంగాణ ప్రభుత్వం కార్మికుల సమస్యలను పట్టించుకోవడం లేదని తెలంగాణ భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం అధ్యక్షులు కామెళ్ళ ఐలయ్య అన్నారు. శనివారం గజ్వేల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం వెల్ఫేర్ బోర్డు విషయంలో పట్టించుకోవటం లేదని ఇప్పటివరకు చైర్మన్‌ను నియమించలేదన్నారు. కార్మిక శాఖలో నిధుల దోపిడీ జరుగుతుందని నిధులు పక్కదారి పడుతున్నాయని ఆయన విమర్శించారు. భవన నిర్మాణ కార్మికులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయినా స్పందన లేదన్నారు. రెండు దశాబ్దాల పోరాటం స్ఫూర్తితో జనగామ జిల్లా కేంద్రంలో ఆగస్టు 5 ,6 తేదీల్లో భారీ బహిరంగ సభలు ఏర్పాటు చేస్తుందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా భవన నిర్మాణ కార్మికులు ఈ సభకు వస్తున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో భవన నిర్మాణ రంగాల్లో పనిచేస్తున్న కార్మికులంతా ఏకమై తమ సత్తా నిరూపిస్తామన్నారు. జనగామలో జరిగే భారీ బహిరంగ సభలో భవిష్యత్ నిర్ణయాలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు.

పండ్ల తోటల పెంపకానికి ప్రోత్సాహకాలు

నవతెలంగాణ-మర్కుక్

రైతులకు ఉపాధి హామీ పథకంలో పండ్ల తోటలు, డ్రాగన్ ఫ్రూట్ తోటల పెంపకానికి ప్రభుత్వం పోత్సహిస్తుందని మర్కుక్ ఎంపీపీ తాండ పాండు గౌడ్ తెలిపారు. శనివారం 'నవతెలంగాణ'తో మాట్లాడుతూ ఒక రైతుకి గరిష్ఠంగా 1/2 ఎకరానికి 900 మొక్కల ఖరీదు ఇవ్వబడుతుందన్నారు. మొక్కలు నాటిన సంత్సరంతో పాటు మరో 2 సంత్సరాలు మొత్తం 3 సంత్సరాలు మెయింటెనెన్స్, ఎస్టిమేషన్ ఖరీదు 2.50 లక్షలు అవుతుందన్నారు, మొక్క నాటిన 18 నెలలకు కాత చేతికి వస్తుందన్నారు. ఈ పండ్లకు మార్కెట్‌లో మంచి గిరాకీ ఉన్నదన్నారు. ఆసక్తి కలిగిన రైతులు గ్రామ పంచాయతీ కార్యదర్శులను సంప్రదించాలని తెలిపారు.



రైతుబీమా తప్పనిసరిగా చేసుకోవాలి



నవతెలంగాణ-మర్కుక్

రైతు బీమా పథకంలో కొత్తగా పట్టాదారు పాసు బుక్కులు వచ్చినవారు, రైతు బీమాలో ఇది వరకు నమోదు కాని రైతులు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి టి.నాగేందర్ రెడ్డి అన్నారు. మండలంలోని మర్కుక్, ఎర్రవల్లి, దామరకుంట రైతు వేదికలలో 2023 సంవత్సరానికిగాను రైతు భీమా నమోదు వ్యవసాయ విస్తరణ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18సం. నుంచి 59 సం.లోపు వయస్సు గల పట్టాదారులు అర్హులన్నారు. రైతు బీమా ఫారం, రైతు ఆధార్ కార్డు, నామిని ఆధార్ కార్డు, పట్టాదారు పాసు బుక్కు జిరాక్స్ జతపరిచి రైతు వేదికలో వెంటనే సమర్పించాలని తెలిపారు. రైతులు ఎలాంటి ప్రీమియం చెల్లించాల్సిన అవసరం లేదని, ఈ ప్రీమియంని తెలంగాణ ప్రభుత్వం భరిస్తుందని తెలిపారు. ఏ కారణం చేత రైతు మరణించినా రైతు నామినికి రూ.5లక్షల బీమా అందించబడుతుందన్నారు. రైతు భీమాలో పేరు తప్పుగా నమోదు జరిగినా లేదా మీరు ఎంచుకున్న నామిని మరణించినా లేదా నామినిని మార్చుకోవాలనుకున్న వారు వెంటనే వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు రజినీకాంత్, విష్ణు వర్ధన్,అశ్విని , రైతులు తదితరులున్నారు.

గజ్వేల్‌లో బీసీ బహిరంగ సభకు కసరత్తు

- బీసీలంతా ఏకతాటిపైకి తీసుకురావడానికి రహస్య సమావేశం



నవతెలంగాణ -గజ్వేల్

గజ్వేల్ నియోజకవర్గం పరిధిలోని 9 మండలాల్లో ఉన్న బీసీకులాలను ఏకతా టిపైకి తీసుకొచ్చి భారీ బహిరంగ సభను ఏర్పాటు చేయాలని కసరత్తు చేసేం దుకు శనివారం గజ్వేల్ సమీపంలో ముఖ్యమైన బీసీనాయకులు సమావేశమయ్యారు. ఈ నెల చివరి వారంలో బీసీ కులాలకు చెందిన ముఖ్య నాయకులతో ప్రత్యేక సమావేశాన్ని లేదా రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఏర్పాటు చేసేందుకు నిర్ణయించినట్లు సమాచారం. గజ్వేల్ నియోజకవర్గంలో మొత్తం తొమ్మిది మండలాలు ఉండగా నియోజకవర్గంలో రెండు లక్షల 70 ఓటర్లు ఉన్నారు. ఇందులో బీసీ ల ఓట్లు 1,35,000 వరకు ఉన్నట్లు లెక్కలు తీశారు. గజ్వేల్ నియోజకవర్గంలో బీసీ సామాజిక వర్గాలకు తీవ్రమైన అన్యాయం జరుగుతుందని భావిస్తున్న తరుణంలో బీసీ బహిరంగ సభ ఏర్పాటుకు దారి తీస్తుంది. అత్యధికంగా ఓట్లు బీసీలకు వివిధ రాజకీయ పార్టీలో ప్రాధాన్యత తగ్గుతూ వస్తుందని బీసీ అట్టడుగు వర్గాలు భావిస్తున్నాయి. నియోజకవర్గంలోని గజ్వేల్, వర్గల్, ములుగు, జగదేవ్పూర్, మర్కుక్, తూప్రాన్, మనోహరాబాద్, కొండపాక, కుకునూరు పల్లి మండలాల్లో బీసీ ముఖ్య నాయకుల తొలి సమావేశాన్ని ఈ నెల చివరి వారంలో నిర్వహించనున్నారు. ఆ తర్వాత బీసీ సదస్సులు మండల వారిగా నిర్వహించాలని, రౌండ్ టేబుల్ సమావేశాలు ఏర్పాటు చేయాలని శనివారం తీర్మానించారు. బీసీల సత్తా ఏమిటో రాజకీయ పార్టీలకు అతీతంగా బీసీలు ఏకమై చూపిస్తామని బీసీ ఐక్యవేదిక పేర్కొన్నది. నియోఏది ఏమైనా 2004 తర్వాత మళ్లీ బీసీలు నియోజకవర్గంలో సభకు ఏర్పాటు చేస్తున్న కసరత్తుకు ప్రాధాన్యత సంచరించుకుంటుందని చెప్పాలి.

వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- ఎంపీపీ గంగాధరి సంధ్య రవీందర్



నవతెలంగాణ-దౌల్తాబాద్

గత వారం రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎంపీపీ గంగాధర్ సంధ్య రవీందర్ అన్నారు. మండల పరిధిలో పలు గ్రామాలలో ప్రజలు శిథిలావస్థకు చేరిన పాత ఇండ్లల్లో ఉండొద్దని, సురక్షిత ప్రదేశాల్లో ఉండాలన్నారు. వర్షాల వల్ల ఇబ్బందులు పడుతున్న ప్రజలకు అధికారులు అందుబాటులో ఉండి సహాయక చర్యలు చేపట్టాలన్నారు.

సీఎం కేసీఆర్‌ను లక్ష మెజార్టీతో గెలిపిస్తాం

- జెడ్పీటీసీ వంటేరు సుధాకర్ రెడ్డి



నవతెలంగాణ-గజ్వేల్

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు మూడోసారి కూడా గజ్వేల్ నుంచి పోటీ చేస్తారని లక్ష మెజార్టీతో గెలిపిస్తామని జగదేవపూర్ జెడ్పిటిసి వంటేరు సుధాకర్ రెడ్డి అన్నారు. శనివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్, బిజెపి నాయకులకు కేసీఆర్ మీద విమర్శ చేసే హక్కు లేదన్నారు. 2014, 2018 ఎన్నికల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ గజ్వేల్ నుంచి గెలిచి గజ్వేల్ రూపురేఖలు మార్చారన్నారు. కాంగ్రెస్, బీజేపీలకు వచ్చే ఎన్నికల్లో పోలింగ్ ఏజెంట్ కూడా దొరకరన్నారు.

డివిజన్ సాధన కోసం కలెక్టరేట్ ఎదుట 24న ధర్నా



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాలను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 24వ తేదిన (సోమవారం) కలెక్టరేట్ వద్ద నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని జేఏసీ నియోజకవర్గ నాయకుడు అందె అశోక్, ఆకునూరు గ్రామ జేఏసీ కన్వీనర్ వెలుగల రఘువీర్, ఎంపీటీసీ సుంకరి శ్రీధర్ గౌడ్‌లు కోరారు. చేర్యాల మండల పరిధిలోని ఆకునూరు గ్రామంలో శనివారం కరపత్రాలు పంచుతూ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోజురోజుకు చేర్యాల పరిస్థితి దిగజారి పోతూ అస్తిత్వాన్ని కోల్పోయిందన్నారు. చేర్యాల ప్రాంత ప్రజల చిరకాల కోరిక రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ఏర్పాటు చేయాలని జేఏసీగా అనేక ఉద్యమాలు నిర్వహిస్తుంటే అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ నేతలు, జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి ఏమాత్రం పట్టించుకోకుండా ఈ ప్రాంత ప్రజల జీవితాలతో చెలగాట మాడుతున్నారన్నారు. బీఆర్ఎస్ నేతలు ఈ ప్రాంత బిడ్డలుగా తమ పదవులను పక్కనపెట్టి ఉద్యమంలో కలిసి రావాలన్నారు. లేదంటే ముఖ్యమంత్రిని ఒప్పించి రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలన్నారు. లేని పక్షంలో చేర్యాల ప్రాంత ద్రోహులుగా మిగిలిపోతారన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు స్వర్గం శ్రీకాంత్, తాటికొండ వెంకట చారి, తోట బిక్షపతి, రణం వెంకటేశ్వర్లు, సుంకరి వీరయ్య, బదరకంటి శంకర్, ఏళ్ల శేఖర్ రెడ్డి, గ్యారదాసు సంతోష్, గాజుల రమేష్, కడారి రాజు, పోలోజు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

బోయినపల్లి వినోద్ కుమార్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-బెజ్జంకి

మాజీ ఎంపీ,రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్ జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ శ్రేణులు శనివారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ కనగండ్ల కవిత,సర్పంచ్ ద్యావనపల్లి మంజుల, ఎఎంసీ చైర్మన్ కచ్చు చంద్రకళ ముఖ్య అతిథులుగా హజరై కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు. బీఆర్ఎస్ అనుబంధ కమిటీల నాయకులు పాల్గొన్నారు.

చెవిలో పువ్వులు పెట్టుకుని జీపీ కార్మికుల నిరసన















నవతెలంగాణ-నంగునూరు

గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించడం లేదని చెవిలో పువ్వులు పెట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. శనివారం నంగునూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయం ముందు గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె 17వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా జిల్లా జేఏసీ నాయకురాలు దేవులపల్లి బాల్ నర్సవ్వ మాట్లాడుతూ 17 రోజుల నుంచి సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన రావడం లేదన్నారు. పారిశుధ్య పనులు జరగక చెత్త, చెదారం, జంతువుల మలం, కుక్కలు చనిపోయినా శుభ్రం చేసే వారు లేక మలినాలతో గ్రామం కంపు వాసనతో ఉన్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. వేయి రూపాయలు పెంచామని ఇంకా ఏం పెంచుతామని ప్రభుత్వం కుంటి సాకుల తోటి దాటవేస్తూ న్యాయం చేయడం లేదన్నారు. గ్రామాలలో ప్రైవేట్ వ్యక్తులను పెట్టి పని చూపించినా వారు పూర్తిగా చేయటం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ల తెరిచి జీపీ కార్మికుల న్యాయమైన కోర్కెలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు దేవులపల్లి రాజమౌళి, మండల అధ్యక్షులు దేవులపల్లి మల్లయ్య, మండల కార్యదర్శి చిట్యాల కనకయ్య, కారోబార్ పిల్లి రవీందర్, బిల్లం బాలయ్య, కందికట్ల యాదవ్వ, నీల కలవ్వ, దేవవ్వ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-గజ్వేల్

పప్రభుత్వం అవలంబిస్తున్న నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ శనివారం గ్రామపంచాయతీ కార్మికులు బిక్షాటన చేసి నిరసన తెలిపారు. పంచాయతీ కార్మికులకు ఈఎస్ఐపీఎఫ్ చట్టపరమైన సౌకర్యాలు అమలు చేయాలని సీఐటీయూ జిల్లా నాయకుడు కే వెంకటాచారి డిమాండ్ చేశారు. పంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మెకు శనివారం ఆయన మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ ఆరోగ్యాలు పాడైనా గ్రామ ప్రజల బాగుకోసం మురికి చెత్తను తొలగించడం జరుగుతుందన్నారు. వారి కుటుంబాలను ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు మొదటి ప్రాధాన్యతగా గ్రామపంచాయతీ కార్మికుల అమలు చేయాలన్నారు. పంచాయతీ కార్మికులకు ప్రభుత్వం రూ.10 లక్షల బీమా సౌకర్యం కల్పించాలన్నారు. కార్మికులకు చట్ట ప్రకారం ఆదివారం, పండుగ సెలవులు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికులు యూనియన్ నాయకులు స్వామి, లక్ష్మి నాంపల్లి, మల్లయ్య నాగరాజ్, ఎల్లం, పోశయ్య ,రాముడు, బిక్షపతి యాదగిరి, రాజు, శ్రీనివాస్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని చేపట్టిన నిరావధిక సమ్మె శనివారం 17వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా కార్మిక సంఘం మండల అధ్యక్షుడు దుర్గయ్య మాట్లాడుతూ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం చొరవ చూపడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, మామిడి సంపత్, శ్రీనివాస్, తాడూరి లక్ష్మి,, సదానందం, నాగరాజు, కార్తీక్ , తిరుమల, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-తొగుట

మా ప్రాణాలకు తెగించి గ్రామంలో ఉన్న మురికి, చెత్త, చెదారం తొలగించి పరిశుభ్రంగా చేస్తున్నామని గ్రామ పంచాయతీ కార్మికుల మండల అధ్యక్షుడు మస్కురి శంకర్ అన్నారు. గ్రామ పంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మె శనివారం 17వ రోజుకు చేరుకున్న సందర్భంగా రోడ్డుపై బైఠాయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సమ్మె చేస్తే ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సరికాదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమ సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మికులు కిషన్, నారాయణ, నర్సింలు, నాగరాజు, రాములు, కనకవ్వ, బాలయ్య, కుమార్, ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ-మిరుదొడ్డి

గత కొన్ని సంవత్సరాలుగా గ్రామపంచాయతీలో పారిశుద్ధ కార్మికుల పనిచేస్తున్న కార్మికులకు ప్రభుత్వం కనీస వేతనం ఇవ్వకుండా వారితో వెట్టిచాకిరి చేయించుకుంటున్నారని గ్రామపంచాయతీ పారిశుద్ధ కార్మికుల సంఘం నాయకులు సురేందర్, సీఐటీయూ నాయకులు అంజయ్యలు అన్నారు. స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దుతున్న కార్మికుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం సరికాదని మండిపడ్డారు. ఉన్నతాధికారులు ఇప్పటికైనా స్పందించి పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు దుర్గయ్య, దేవయ్య, శంకరయ్య రాములు, కుమార్ పాల్గొన్నారు.

నవతెలంగాణ-బెజ్జంకి

తమ దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం సిగ్గుచేటని పంచాయతీ కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం మండల కేంద్రంలో పంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె 17వ రోజు కొనసాగింది. ఈ సందర్భంగా పంచాయతీ కార్మికులు బతుకమ్మ ఆడుతూ నిరసన వ్యక్తం చేశారు. మండలంలోని అయా గ్రామాల పంచాయతీ కార్మికులు హజరయ్యారు.

నవతెలంగాణ-దౌల్తాబాద్

కనీస వేతనాలను అమలు చేయాలని గ్రామపంచాయతీ కార్మిక బృందం గత 17 రోజులుగా సమ్మెను కొనసాగిస్తున్నా ప్రభుత్వం ఉలుకు పలుకు లేకపోవడం సిగ్గుచేటని మండల అధ్యక్షుడు బోటుక రాములు అన్నారు. అనారోగ్యపరమైన పనులు చేస్తూ ప్రజల ప్రాణాలను కాపాడుతున్న తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని, ముందస్తుగా సమ్మె నోటీసు ఇచ్చి న్యాయపరమైన సమస్యలను పరిష్కారం చేయాలని సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం ఉలుకు పలుకు లేకపోవడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో రమ, లచ్చయ్య కిషన్ పాల్గొన్నారు.

జోరుగా వరి నాట్లు!



- మగవారికి కూలి రూ.800, ఆడవారికి రూ.500
- రైతులను వేధిస్తున్న కూలీల సమస్య ?
- తేలికగా ఉండే ఉపాధిహామీ పనులకు వెళ్తున్న వైనం

నవతెలంగాణ-దౌల్తాబాద్

మండలంలో వర్షాలు కురుస్తుండటంతో వరి నాట్లు జోరందుకున్నాయి. అయితే, కూలీల సమస్య రైతులను వేధిస్తోంది. గ్రామాల్లో అడపాదడపా నాటు వేసేందుకు వచ్చే కూలీలు సైతం తేలికగా ఉండే ఉపాధిహామీ పనులకు వెళు తున్నారు. ఈ నేపథ్యంలో నాటు వేసే మహిళా గ్రూపులకు అడిగినన్ని డబ్బులు ఇవ్వాల్సిన పరిస్థితి నెలకొంది.

దాదాపు 1700 ఎకరాల్లో సాగు

నీరు వచ్చే అవకాశం ఉండటం, వరద కాల్వకు తూములు, మోటార్ల ద్వారా సాగు నీరందుతుండటం, వ్యవసాయ బావులు, బోర్లలో పుష్కలంగా నీళ్ల ఉండటంతో వరి సాగు విస్తీర్ణం ఘననీయంగా పెరుగనుంది. ఈ వానాకాలం సీజన్‌లో రైతులు దాదాపు 1700 ఎకరాల్లో వరి సాగు చేస్తారని వ్యవసాయాధికారులు అంచనా వేస్తున్నారు. వర్షాలు కురుస్తుండటంతో రైతులందరూ ఒకేసారి నాట్లు వేస్తున్నారు. దీంతో కూలీలు సరిపడా దొరకడం లేదు. ఎకరంలో నాటు వేసేందుకు ఆడవాళ్లు 8 మంది, నారు పంచేందుకు మగవాళ్లు ఇద్దరు అవసరం. ఒక గ్రామంలోనే కనీసం నాలుగైదు వందల మంది కూలీలు కావాలి.

కూలీలకు అడ్వాన్స్ చెల్లింపు

నాటు వేసే ఆడ, మగ కూలీలకు రైతులు అడ్వాన్స్ చెల్లిస్తున్నారు. వరి నాట్ల కూలి గతేడాదితో పోల్చితే ఈసారి రూ.100 పెరిగింది. ఆడవారికి రూ.500, మగవారికి రూ.800 వరకు చెల్లించాల్సి వస్తోందని అన్నదాతలు చెబుతున్నారు. అంతేకాకుండా, కూలీలను ఇంటి నుంచి పొలానికి తీసుకురావడానికి ఆటో లేదా జీపు కిరాయి చెల్లిస్తున్నామని తెలిపారు. వరి నాటు ఖర్చులు భారమవుతున్నాయంటున్నారు. నాటు ఆలస్యంగా వేద్దామంటే, వరి నారు ముదరడం, దిగుబడి తగ్గుతుందన్న భయంతో ఎంత ఖర్చయినా నాట్లు వేసేందుకే మొగ్గు చూపుతున్నామని పేర్కొంటున్నారు.



శారీరక శ్రమ తగ్గించుకునేందుకు.

గతంలో నాలుగైదు రైతు కుటుంబాలు కలిసి, ఒకరి తర్వాత ఒకరు 15 నుంచి 20 రోజుల వరకు వరి నాట్లు వేసుకునేవారు. రైతులు, వారి కుటుంబసభ్యులకు తోడు ఒకరిద్దరు కూలీలను పిలుచుకొని, సకాలంలో నాట్లు వేసుకునేవారు. ఇప్పుడు మారిన పరిస్థితుల నేపథ్యంలో ఎంత ఖర్చయినా వెనకాడకుండా శారీరక శ్రమ తగ్గించుకుంటున్నారు. బురద అంటకుండానే వరి నాటు వేయిస్తున్నారు. కూలీల కొరత నేపథ్యంలో ఉపాధిహామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలని అన్నదాతలు, రైతు సంఘాల నాయకులు కోరుతున్నారు.

కేంద్ర ప్రభుత్వం నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలి

- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటికొండ రవి



నవతెలంగాణ- సిద్దిపేటరూరల్

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటికొండ రవి అన్నారు . ఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని, ప్రభుత్వ విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన సైకిల్ యాత్ర శనివారం చింతమడక గ్రామానికి చేరుకుంది. ఈ యాత్రలో ముఖ్య అతిథి ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు తారకొండ రవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రభుత్వ రంగాన్ని నిర్వీర్యం చేస్తుందన్నారు. నూతన విద్యా విధాన చట్టం తీసుకొచ్చారని, ఈ చట్టం వల్ల పేద విద్యార్థులకు నష్టం కలుగుతుందన్నారు. ప్రభుత్వం విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తూ కార్పొరేట్ విద్యా రంగానికి ముగ్గు చూపుతుందన్నారు. పేద ప్రజలు చదువుకుంటే ప్రభుత్వాన్ని ఎదిరిస్తారని పేద విద్యార్థులకు విద్యను దూరం చేసే కుట్రకు పాల్పడుతున్నారన్నారు. ఈ విద్యా విధానం వల్ల చదువులు దూరం చేసి విద్యార్థులను బానిసలుగా మార్చే విధంగా చేస్తుందన్నారు. ఈ విద్యా విధానం వల్ల ఉన్నత చదువులు చదువుకోకుండా విద్యార్థులకు ఫెలోషిప్ ని రద్దు చేసి విద్యార్థులకు చదువు దూరం చేసే నూతన విద్యా విధాన్ని రద్దు చేయాలని, లేదంటే ఢిల్లీలో రాజభవన్‌ను ముట్టడిస్తామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు రెడ్డమైన అరవింద్, కార్యదర్శి దాసరి ప్రశాంత్, జిల్లా ఉపాధ్యక్షులు కొండం సంజీవ కుమార్, ఆముదాల రంజిత్ రెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శిలు శేఖర్, చెప్యాల సంతోష్, నాయకులు ప్రశాంత్, మధు, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

31న కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయాలి

- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దిగజారుడు రాజకీయాలు చేస్తున్నాయి
- డీహెచ్ పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వేల్పుల శ్రీనివాస్



నవతెలంగాణ-బెజ్జంకి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న దళిత బంధు పథకం అర్హులందరికి అందజేయాలని,దళిత సామాజిక వర్గాలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 31న దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో తలపెట్టిన కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయాలని డీహెచ్ పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వేల్పుల శ్రీనివాస్ కోరారు. శనివారం మండల కేంద్రంలోని సత్యార్జునా గార్డెన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శ్రీనివాస్ మాట్లాడారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ రాజ్యాంగం ద్వార కల్పించిన దళిత హక్కులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కాలరాస్తున్నాయన్నారు. దళితులపై దాడులు జరుగుతున్నా ప్రభుత్వాలు స్పందించకుండా దాడులకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు చేపట్టడంలో విఫలమవుతున్నాయన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు దిగజారుడు రాజకీయాలు చేస్తూ దళిత సామాజిక వర్గాలను అణచివేతకు గురిచేస్తున్నాయని మండిపడ్డారు. బీజేపీ పరిపాలనలో దళిత, మైనార్టీ వర్గాల ప్రజలపై దాడులు మరింత ఉధృతమయ్యాయని, మణిపూర్‌లో జరిగిన సంఘటనను ఖండిస్తూ ఇలాంటి సంఘటనలు మళ్లీ పునారావృతం కాకుండా మేధావులు,యువత కంకణం కట్టుకుని భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైన ఉందన్నారు. దళిత హక్కుల పోరాట సమితి జిల్లా సహాయ కార్యదర్శి బోనగిరి రూపేష్,సంగెం మధు,బోనగిరి శ్రావణ్,చరణ్ ,తాడిశెట్టి రాకేష్ పాల్గొన్నారు.

ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- బీఆర్ఎస్ యూత్ ఇంచార్జి శివగారి అంజయ్య



నవతెలంగాణ-చేర్యాల:

18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులు డ్రైవింగ్ లైసెన్స్ లేక అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నారని బీఆర్ఎస్ యూత్ నాలుగు మండలాల ఇంచార్జి శివగారి అంజయ్య అన్నారు. యువత ఇబ్బందులు పడకుండా జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి ఉచితంగా డ్రైవింగ్ లైసెన్సులు ఇప్పిస్తున్నారని, దీనిని యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎమ్మెల్యే సూచన మేరకు శనివారం మండల కేంద్రంలోని ఎంవిఐ కార్యాలయంలో యువతతో అంజయ్య దరఖాస్తులు చేయించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ తాండ్ర నవీన్ రెడ్డి, ఆదిరాజు, రాము, జంగని మహేష్, పండుగ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

వర్షాల పట్ల రైతులు జాగ్రత్తగా ఉండాలి



నవతెలంగాణ-జగదేవపూర్

ప్రస్తుతం కురిసిన అధిక వర్షాలకు, పత్తి, కంది మొక్క జొన్న తదితర పంటలు దెబ్బ తినే అవకాశం ఉన్నందున పంటలను కాపాడుకొనేందుకు రైతులు రక్షణ చర్యలు తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారి వసంత రావు శనివారం సూచించారు. దౌలపూర్ గ్రామంలోని పత్తి, కంది పంటలను ఆయన రైతులతో కలసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధిక వర్షాల నేపథ్యంలో రైతులందరికీ పంటలను కాపాడుకోవడానికి పలు సూచనలు చేశారు. ముఖ్యంగా వరి పొలాల్లో , మొక్కజొన్న, పత్తి మొక్కల సాళ్ళ మధ్య నీరు నిలవకుండా బయటకు పోయేలా చర్యలు తీసుకోవాలన్నారు. అధిక వర్షాల వలన పత్తి మొక్కలు పసుపు రంగులోనికి మారే అవకాశం ఉందని, దీనిని అధిగమించడానికి మొక్క వయసును బట్టి 10 గ్రాముల పొటాషియం నైట్రేట్ లేదా 19.19.19 లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలన్నారు. వ్యవసాయ విస్తీర్ణ అధికారి ఖలీల్, రైతులు ఈస్తారి, కనకయ్య, నరసింహులు, లింగం, బిక్షపతి, యాదగిరి, శ్రీనివాస్ రెడ్డి బాల నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

ట్రాక్టర్ కేజీవీల్ కింద పడి వ్యక్తి మృతి

నవతెలంగాణ-పుల్కల్



ప్రమాదవశాత్తు ట్రాక్టర్ కేజీవీల్ కింద పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన పుల్కల్ మండలంలోని బస్వాపూర్ గ్రామంలో శనివారం జరిగింది. ఆ గ్రామానికి చెందిన చింతల ప్రభాకర్(35) శనివారం వరి నారుమళ్లను చదును చేసేందుకు ట్రాక్టర్ కేజ్వీల్స్‌తో పొలాన్ని చదును చేస్తున్నాడు. ప్రమాదవశాత్తు అదుపుతప్పి కింద పడ్డాడు. అతని పైనుంచి అదే ట్రాక్టర్ వెళ్లడంతో అతను అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రభుత్వం ఆ కుటుంబానికి ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని కోరారు.

కౌన్సిలర్ బబ్బురి రజిత గౌడ్‌కు ఘన సన్మానం

నవతెలంగాణ -గజ్వేల్



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి ఆధ్వర్యంలో శనివారం 6 వ వార్డ్ కౌన్సిలర్ బబ్బురి రజిత గౌడ్‌ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రాజమౌళి మాట్లాడుతూ కౌన్సిలర్ బబ్బురి రజిత గౌడ్ రాజకీయంలో రాణిస్తూ సమాజ సేవలో తన వంతు కృషి చేస్తూ, అందరి మన్నన పొందిన రజిత గౌడ్ కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపి ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని భవిషత్తు లో మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. అలాగే బబ్బురి రజిత గౌడ్ మాట్లాడుతు నా జన్మదినం సందర్భంగా తండ్రి సమానులు మున్సిపల్ చైర్మన్ రాజమౌళి వారి స్వగృహంలో వారిని మర్యాద పూర్వకంగా కలిసి ఆశీర్వాదం తీసుకోవడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ బొల్లిపల్లి బాలమణి శ్రీనివాస్ రెడ్డి ,పంబాల అర్చన శివకుమార్, బొగ్గుల చందు, షహనాజ్ సమీర్ పాల్గొన్నారు.

మాజీ డిప్యూటీ సీఎంకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు

నవతెలంగాణ-తొగుట



మాజీ డిప్యూటీ సీఎం కు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపామని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అక్కం స్వామి తెలిపారు. శనివారం విలేకరులతో మాట్లాడుతూ మాజీ డిప్యూటీ సీఎం దామోదర రాజనర్సింహ పద్మిని దంపతుల శని వారం రాత్రి సంగారెడ్డి లోని వారి నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేసామని అన్నారు.శుభా కాంక్షలు తెలిపిన వారిలో ఎంపీపీ గాంధారి లతా నరేందర్ రెడ్డి,జిల్లా నాయకులు యెన్నం భూపాల్ రెడ్డి,బుస నిరంజన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

నేడు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-బెజ్జంకి



మండల కేంద్రంలోని ప్రభుత్వోన్నత పాఠశాల యందు 1994-95 విద్యాసంవత్సరంలో విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నేడు స్థానిక సత్యార్జునా గార్డెన్ యందు ఏర్పాటుచేసినట్టు శనివారం స్థానికుడు బొనగం రాజేశం తెలిపారు.మిత్రులందరూ హజరై విజయవంతం చేయాలని రాజేశం కోరారు.

కుకునూరు పల్లి సీతారామచంద్రస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-కొండపాక



కుకునూరుపల్లిలోని సీతారామచంద్ర స్వామి దేవాలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆండాళ్ అమ్మవారి జన్మదినం సందర్భంగా ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. పంచామృత అభిషేకము చేశారు. అనంతరం భజనలు చేసి తీర్థప్రసాదాలు తీసుకున్నారు.చొప్పదండి రమాదేవి శంకరాచారి, గంగిశెట్టి రేణుక సంతోష్ ప్రసాద వితరణ చేశారు .

హుస్నాబాద్‌లో ఇంటింటికీ మొక్కల పంపిణీ

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్



హుస్నాబాద్ పట్టణ కేంద్రంలో శనివారం రెండో వార్డులో మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత ఆధ్వర్యంలో ఇంటింటికి మొక్కల పంపిణీ కార్యక్రమం చేపట్టారు.నాగారం రోడ్డు లో మొక్కలు నాటిన చైర్మన్ శాంతి నగర్ లో ఇంటింటికి మొక్కల పంపిణీ చేస్తూ మొక్కలను పెంచాలని కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మీ ఇంటికి వచ్చిన మొక్కలనే కాకుండా రోడ్డుపై ఉన్న మొక్కలను కూడా కాపాడాలని సూచించారు..ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ అనిత, వార్డు కౌన్సిలర్ బోజు రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణకు పార్లమెంటులో ఒత్తిడి తేవాలి

నవతెలంగాణ-నంగునూరు



ఎస్సీ వర్గీకరణ కోసం పార్లమెంటులో బీఆర్ఎస్ తెలంగాణ రాష్ట్ర ఎంపీలతో సీఎం కేసీఆర్ ఒత్తిడి తీసుకురావాలని ఎమ్మార్పీఎస్ టీఎస్ సిద్దిపేట జిల్లా అధికార ప్రతినిధి దేవులపల్లి రాజేందర్ డిమాండ్ చేశారు. శనివారం నంగునూరు మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ నిండు అసెంబ్లీలో అసెంబ్లీ సాక్షిగా సీఎం కేసీఆర్ ఎస్సీ వర్గీకరణ కోసం కట్టుబడి ఉంటానని హామీ ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. ఇచ్చిన మాటలను సీఎం కేసీఆర్ నిలబెట్టుకోవాలన్నారు. ప్రస్తుత పార్లమెంటు సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ కోసం బీఆర్ఎస్ ఎంపీలు గొంతు విప్పి చిత్తశుద్ధితో కృషి చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో డప్పు, చెప్పు వృత్తిదారుల్లో అర్హులైన వారందరికీ రెండు వేల పెన్షన్ ఇవ్వాలన్నారు.ప్రతి నియోజకవర్గంలో ఐదు వేల మంది దళితులకు దళిత బంధు ఇవ్వాలని, గృహలక్ష్మి పథకాన్ని 10 లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. జనాభా నిష్పత్తి ప్రకారం వచ్చే ఎన్నికల్లో మాదిగలకు అన్ని పార్టీలు13 అసెంబ్లీ స్థానాలు, రెండు ఎంపీ స్థానాలు పోటీ చేసేందుకు నేరుగా అవకాశం కల్పించాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ లింగాల నర్సింలు, వడ్లూరి రాజనర్సు, పుల్లూరు గణేష్, లింగంపల్లి నరసింహులు, దేవులపల్లి కృష్ణ, ములుగు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీటీసీ రాజయ్య మృతి పార్టీకి తీరనిలోటు

- సుడా చైర్మన్ మా రెడ్డి రవీందర్ రెడ్డి

నవతెలంగాణ- సిద్ధిపేటరూరల్



మండలం పరిధిలోని రావురూకుల గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసి లక్కర్స్ రాజయ్య గత కొంతకాలంగా అనారోగ్య కారణాలతో ఇబ్బంది పడుతూ శనివారం మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న మంత్రి హరీష్ రావు రాజయ్య మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. అనంతరం సుడా చైర్మన్ మారెడ్డి రవీందర్ రెడ్డి రాజయ్య పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.రాజయ్య కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించి మంత్రి హరీష్ రావు సహకారంతో కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని అన్నారు .వీరి వెంట జెడ్పిటిసి కోటగిరి శ్రీహరి గౌడ్, వైస్ ఎంపీపీ శేరిపల్లి యాదయ్య, సర్పంచ్ కవిత రవీందర్, ఉపసర్పంచ్ మారెడ్డి శ్రీకాంత్, మాజీ సర్పంచ్ అల్లం కిషన్, గ్రామ పార్టీ అధ్యక్షుడు కుపిరాల నాగరాజు పాల్గొన్నారు.

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డిని కలిసిన గజ్వేల్ నాయకులు

నవతెలంగాణ-గజ్వేల్



బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని శనివారం గజ్వేల్ చెందిన బిజెపి నాయకులు నంద గౌడ్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. గజ్వేల్ నియోజకవర్గం లో బిజెపి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని స్థానిక నేతలకు కిషన్ రెడ్డి సూచించారు. తెలంగాణ రాష్ట్ర లో నెలకొన్న ప్రజా సమస్యల పై పోరాటం గజ్వేల్ గడ్డ నుండే ప్రారంభించుకుందామని స్థానిక నేతలకు ఆయన తెలిపారు. బిజెపి నాయకులందరూ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని సూచించారు. ఇంకా బిజెపి నాయకులు సురేష్ పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-తొగుట



బతుకు దేరువు కోసం వేలు రోడ్ ప్రమాదంలో బాల్ రాజు మృతి చెందడం బాధాకరమని కురుమ యువ చైతన్య సమితి మాజీ జిల్లా అధ్యక్షుడు కడారి నరేంద్ర అన్నారు. శనివారం మండలం లోని వెంకట్రావు పేట గ్రామానికి చెందిన కామల్ల బాల్ రాజు హైదరాబాద్ లో రోడ్ ప్రమాదంలో మరణించిన విషయం తెలిసిందే. విషయం తెలుసుకున్న కురుమ సంఘం నాయకులు కామల్ల బాలరాజు కురుమ కుటుంబానికి రూ.50 వేల ఆర్థిక సహా యం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బతుకు దేరువు కోసం హైదరాబాద్ కు వెళ్లి కూలి పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటు జీవనం కొనసాగిస్తున్నారని తెలి పారు. దురదృష్టవశాత్తు రోడ్ ప్రమాదంలో మెరు చెందడం బాధాకరమన్నారు. మృతునికి ఇద్దరు కూతుర్లు, కుమారుడు చిన్న పిల్లలు ఉన్నారని, చిన్న వయసులో బాల్ రాజ్ మృతి చెందడం బాధాకరం అన్నారు.వారి కుటుంబానికి కురుమ యువ చైత న్య సమితి అధ్వర్యంలో సేకరించిన రూ.50 వేలు వారి కుటుంబ సభ్యులకు అందజేసారు.ఈ కార్య క్రమంలో కురుమ యువ చైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షులు గొరిగె నరసింహ,రాష్ట్ర కార్యదర్శి కేమి డి సత్యనారాయణ,సిద్ది పేట జిల్లా కురుమ యువ చైతన్య సమితి మాజీ కార్యదర్శి శెట్టె కనకరాజు, కెవైసియెస్ నాయకులు మేక మల్లేష్ కురుమ, వెంకట్రావ్ పేట్ కురుమ యువత లింగం,కొమర య్య,సంపత్, మల్లేశం,రాజు,కనకయ్య, అన్నయ పాల్గొన్నారు.

అధైర్య పడవద్దు.. అండగా ఉంటాం



నవతెలంగాణ-మిరుదొడ్డి

అధైర్యపడవద్దు.. అండగా ఉంటామని మామిడి మోహన్ రెడ్డి బీఆర్ఎస్ నాయకులకు భరోసానిచ్చారు. దుబ్బాక నియోజకవర్గం మిరుదొడ్డి మండల కేంద్రంలోని బీఆర్ఎస్ నాయకుడు శ్రీను భార్య చనిపోయిన విషయం తెలుసుకొని దుబ్బాక బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మామిడి మోహన్ రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం కొద్దిరోజుల క్రితం ప్రమాదవశాత్తు బైక్‌పై నుంచి కింద పడిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు భూమ రాజయ్యను, మొగుళ్ళ ఐలయ్య పరామర్శించి వారికి ఆర్థిక సహాయం అందించారు. వెంట మండల పార్టీ అధ్యక్షులు తోటఅంజిరెడ్డి, గ్రామ సర్పంచ్ రాములు, ఎంపీటీసీ మల్లయ్య, మిరుదొడ్డి మండల యూత్ నాయకులు ధర్మారం కుమార్, నరేష్, శ్రీనివాస్ చారి, ఆత్మ కమిటీ డైరెక్టర్ మురళి, స్వామి, యువకులు రవి, ప్రశాంత్ కుమార్ గ్రామ యువకులు, సీనియర్ నాయకులు తదితరులు ఉన్నారు.

బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక కృషి

నవతెలంగాణ-కొండపాక



బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి ధ్యేయంగా సీఎం కేసీఆర్ ప్రత్యేక పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నాడని బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు కందూరి ఐలయ్య తెలిపారు. శనివారం కుకునూరు పల్లి లో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ఆవిర్భవించిన తర్వాత అన్ని వర్గాల అభివృద్ధి జరిగిందన్నారు. వారందరికీ ప్రభుత్వం అండగా నిలిచిందని తెలిపారు. దళిత బంధు, రైతుబంధు, రైతు బీమా, బీసీలకు ఆర్థిక సహాయం లాంటి ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసి దేశానికే ఆదర్శంగా నిలిచాడన్నారు.ఈ సమావేశంలో మంగోల్ మాజీ సర్పంచ్ బాల్ నర్సయ్య, మాత్ పల్లి మాజీ సర్పంచ్ రాజలింగం, బొబ్బాయిపల్లి ఉప సర్పంచ్ కోల ఉపేందర్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బోయిన్‌పల్లి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-కోహెడ

మండల కేంద్రంలోని గ్రామపంచాయితి కార్యాలయంలో సర్పంచ్ పేర్యాల నవ్య దేవెందర్‌రావు, ఫ్యాక్స్ చైర్మన్ పెర్యాల దేవెందర్‌రావుల ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యాక్షుడు బోయిన్‌పల్లి వినోద్‌కుమార్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అలాగే బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు ఆవుల మహేందర్‌రావు ఆధ్వర్యంలో అలాగే శాతవాహన యూనివర్సిటీ ఇంఛార్జీ చుక్క శ్రీనివాస్ సమక్షంలో నోవా ఆసుపత్రి ఆధ్వర్యంలో ఆయన జన్మదిన వేడుకలను పురస్కరించుకొని కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా 20 మంది గ్రామపంచాయితి సిబ్బందికి సర్పంచ్ నవ్య ఆధ్వర్యంలో దుస్తువులను పంపిణీ చేశారు. కరీంనగర్ జిల్లా అభివృద్ధికి ఆహర్నిశలు కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమాలలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కర్ర శ్రీహరి, ఎంపీపీ కొక్కుల కీర్తి సురేష్, జెడ్పీటీసీ నాగరాజు శ్యామల మధుసూదన్‌రావు, వైస్ ఎంపీపీ తడకల రాజిరెడ్డి, సీనియర్ నాయకులు కొక్కుల సురేష్, మాజీ ఎంపీపీ తిప్పారపు శ్రీకాంత్, మాజీ సర్పంచ్ దొమ్మాట జగన్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ తిప్పారపు నాగరాజు, మండల ప్రధాన కార్యదర్శి పెరుగు నరేందర్‌రెడ్డి, జిల్లా అటవీ పరిరక్షణ కమిటీ సభ్యులు ఎండి రహీం, యూత్ అధ్యక్షుడు జాలిగం శంకర్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు వేల్పుల శంకర్, బీసీ నాయకులు పిడిశెట్టి రాజు, రైతు సమన్వయ సమితి నెంబర్ మెతుకు లింగారెడ్డి, మండల సోషల్



మీడియా గుగ్గిళ్ళ కార్తీక్, గ్రామశాఖ అధ్యక్షుడు బండ వెంకటస్వామి, నాయకులు వట్టిపల్లి రవీందర్‌రెడ్డి, పెసరు సుధాకర్, వేముల రమేష్, ఓవేజ్, రాహుల్, వేల్పుల జాన్, బందెల రాజమౌళి, తలారి నర్సయ్య, ఉల్లెంగుల లింగాచారి, రాంచంద్రాపూర్‌లో మహేందర్, రవీందర్, శ్రీనివాస్, లక్ష్మణ్, వికాస్‌రెడ్డి, శ్రావణ్, గౌతమ్, రమేష్, మహేష్, సంజీవ్, ఇస్సాక్, పాల్గొన్నారు

రెండు నెలల్లో డబుల్ బెడ్ రూమ్ నిర్మాణం పూర్తి

తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ ఒంటేరు ప్రతాప్ రెడ్డి

నవ తెలంగాణ- గజ్వేల్

రాబోయే రెండు నెలలలో డబుల్ బెడ్ రూమ్ నిర్మాణాలు పూర్తి చేయాల్సిందిగా అధికారులకు కాంట్రాక్టర్లకు తెలంగాణ రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ప్రతాప్ రెడ్డి ఆదేశాలిచ్చారు. శనివారం గజ్వేల్ మండలం దాచారం గ్రామంలో డబుల్ బెడ్ రూమ్ నిర్మాణ పనులు నిలిచిపోవడంతో వాటిని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గం లో దాదాపు 3459 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నియోజకవర్గ వ్యాప్తంగా ఇవ్వడం జరిగిందన్నారు, గజ్వేల్ నియోజకవర్గం లో నీ గ్రామాలలో అర్హులైన పేదవారందరికీ ఇల్లు లేని వారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఇవ్వడం జరిగిందన్నారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో కూడా దాదాపు 1100 మందికి ఇల్లు లేని నిరుపేదలను గుర్తించడం జరిగిందన్నారు. వారి జాబితాను కూడా ప్రకటించడం జరిగింది అన్నారు. రాబోయే కొన్ని రోజులలో ఆర్ అండ్ ఆర్ కాలనీ ముంపు గ్రామాల బాధితులకు కూడా ఇండ్లు ఫ్లాట్ లైన్ కేటాయిస్తూ ఖాళీ అయిన వారి స్థానంలో గజ్వేల్ పట్టణంలోని డబుల్ బెడ్ రూమ్ అర్హులుగా ప్రకటించిన వారికి విడుతల వారిగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించడం జరుగుతుందన్నారు.గజ్వేల్ మండలంలోని దాచారం గ్రామంలో కాంట్రాక్టర్ అసమర్థతతో నిర్లక్ష్యంతోనే డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం ఆగిపోయిందని తెలిపారు. అంతేకాకుండా అక్కరం, ములుగు మండలంలోని బస్వాపూర్, బండ మైలారం గ్రామాలలో ఈ నాలుగు గ్రామాలలో అర్హుల లిస్టును తయారు చేయడం జరిగిందన్నారు. కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంతోనే ఈ నాలుగు గ్రామాలలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం పూర్తిస్థాయిలో కాలేదన్నారు. రాబోయే రోజులలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం ఈ గ్రామాలలో పూర్తిచేసి అర్హులుగా ప్రకటించిన వారికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కేటాయించడం జరుగుతుందన్నారు. దాదాపు గజ్వేల్ నియోజకవర్గం లో 4 ఇండ్ల డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణానికి ,87 ఇండ్లు మాత్రమే పెండింగ్లో ఉన్నాయన్నారు మిగతావి అర్హులైన పేదవారికి ఇవ్వడం జరిగిందన్నారు.దయచేసి ప్రతిపక్షాల వదంతులను రాద్ధాంతాలను ప్రజలు నమ్మవద్దన్నారు.గజ్వేల్ నియోజకవర్గం లో గృహలక్ష్మి పథకం ద్వారా ఇల్లు కట్టుకునే ప్రతి ఒక్కరికి ఒక్కో ఇంటికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ మూడు లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందుతుందని వంటేరు ప్రతాప్ రెడ్డి తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో రాష్ట్ర ఆర్థిక ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు సహకారంతో గజ్వేల్ నియోజకవర్గం



రూపురేఖలు మారాయన్నారు. గజ్వేల్ నియోజకవర్గం అన్ని రంగాలలో అన్ని హంగులతో అభివృద్ధి జరిగిందన్నారు.యావత్ తెలంగాణ రాష్ట్రానికి గజ్వేల్ నియోజకవర్గం రోల్ మోడల్గా మారిందన్నారు, అంచలంచెలుగా గజ్వేల్ నియోజకవర్గం అభివృద్ధి జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి మల్లేశం, మాజీ సర్పంచ్ రామ్ రెడ్డి, మాజీ ఎంపీపీ మల్లయ్య మండల పార్టీ అధ్యక్షులు బెండ మధు తదితరులు పాల్గొన్నారు.

తైక్వాండో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా రాచకొండ శ్రీనివాస్



నవ తెలంగాణ - సిద్దిపేట

తైక్వాండో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా సిద్దిపేట తైక్వాండో జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు రాష్ట్ర అధ్యక్షులుగా సతీష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్ తెలిపారు. హైదరాబాద్లోని అభినంద్ గ్రాండ్ హోటల్లో తైక్వాండో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అండ్ రాష్ట్ర ఒలంపిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం తెలంగాణ తైక్వాండో అసోసియేషన్ సాధారణ సర్వ సభ్య సమావేశం, రాష్ట్ర కార్యవర్గ ఎన్నికలు జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఎన్నికలకు టి ఎఫ్ ఐ అబ్జర్వర్ మిలింద్ పతారే, రాష్ట్ర ఒలంపిక్ అబ్జర్వర్ మల్లారెడ్డి , హైకోర్టు ఎలక్షన్ రిటర్నింగ్ ఆఫీసర్ సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగాయని తెలిపారు.


సిఐగా పదోన్నతి పొందిన ఎస్ఐ



నవతెలంగాణ-జగదేవపూర్

జగదేవపూర్ ఎస్ఐ విధులు నిర్వహిస్తున్న కృష్ణమూర్తికి నూతనంగా సీఐ గా పదోన్నతి పొందారు. అందులో భాగంగా శనివారం పదోన్నతి పొందినందుకు పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపీఎస్ మేడం అభినందించారు. సీఐగా పదోన్నతి పొందిన కృష్ణమూర్తి మర్యాదపూర్వకంగా సిపి ని కలిసి మొక్కలు అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ ఎన్ శ్వేత ఐపీఎస్ చేతుల మీదుగా అధికారుల భుజాలపై ఇన్స్పెక్టర్ చిహ్నం అయిన మూడు నక్షత్రాలను అలంకరించడంతో పాటు పదోన్నతి పొందిన వారిని అభినందించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పదోన్నతులు జీవన శైలిని మార్చే విధంగా ఉత్సాహాన్ని కలిగిస్తాయని, నూతన బాధ్యతలు పెంచుతాయి. పదోన్నతి వల్ల వచ్చిన బాధ్యతల్ని సక్రమంగా నిర్వహిస్తూ డిపార్ట్మెంట్కు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.

ప్రశాంతంగా ముగిసిన 11వ తరగతి ప్రవేశ పరీక్ష



నవతెలంగాణ వర్గల్

జవహర్ నవోదయ విద్యాలయ వర్గల్లో శనివారం నాడు 11వ తరగతి లోని 15 సీట్లను భర్తీ చేయడానికి ప్రవేశ పరీక్ష నిర్వహించారు. మొత్తం 15 సీట్లకు గాను 499 దరఖాస్తులు నమోదు అయ్యాయి. ఈ పరీక్ష శనివారం ఉదయం 11 గంటల నుంచి ఒంటిగంట 30 నిమిషాల వరకు కొనసాగింది. మొత్తం 93 మంది అభ్యర్థులు ఈ పరీక్షకు హాజరయ్యారు. ఈ పరీక్షకు సెంటర్ సూపరింటెంట్ గా వైస్ ప్రిన్సిపల్ ఎం సత్యవతి గారు, సెంట్రల్ లెవెల్ అబ్జర్వర్గా ఆవుల సురేందర్, డిస్టిక్ లెవెల్ అబ్జర్వర్గా ప్రిన్సిపల్ డి రాజేందర్ వ్యవహరించారు..

మంత్రి సహకారంతో లర్నింగ్ లైసెన్స్‌లు







నవ తెలంగాణ - సిద్దిపేట

వాహనాలు నడిపే యువతకు తప్పనిసరిగా లైసెన్స్ లో ఉండాలని లక్ష్యంతో మంత్రి హరీష్ రావు తమ సొంత ఖర్చులతో లర్నింగ్ లైసెన్స్ లతోపాటు, లైసెన్స్ లు ఇప్పిస్తున్నారని 43వ వార్డు బి ఆర్ ఎస్ నాయకులు పయ్యావుల ఎల్లం యాదవ్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ మున్సిపల్ చైర్మన్ కడవేరు మంజుల రాజ నర్సు ఆదేశాల మేరకు మా వార్డులో 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు డ్రైవింగ్ లైసెన్స్ కోసం అప్లికేషన్ చేసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్పిఏ మెంబర్ ఇర్ఫాన్, పాల సాయిరాం, రెడ్డి ప్రభాకర్ రెడ్డి, సిద్దిపేట్ యూత్ అధ్యక్షులు రజనీకాంత్ రెడ్డి, దాసరి శ్రీనివాస్ యాదవ్, టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు .

నవతెలంగాణ-నంగునూరు

మంత్రి హరీష్ రావు చొరవతో నంగునూరు మండలం ఖాతా గ్రామానికి చెందిన 35 మంది యువతి,యువకులకు శనివారం లర్నింగ్ డ్రైవింగ్ లైసెన్సు అందించారు. నంగునూరు బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సందెబోయిన శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో మంత్రి క్యాంపు కార్యాలయంలో అందరికి భోజనం పెట్టి ఇంటికి పంపించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చల్ల దశమంత రెడ్డి, వార్డ్ మెంబర్ కొలిపాక సుధాకర్, రుద్ర బోయిన రాజలింగం, అక్కెనపల్లి యాదయ్య, బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ కొలకాని సంపత్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నాటిన మొక్కలను సంరక్షించాలి



నవతెలంగాణ-నంగునూరు

నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని పశు వైద్యాధికారి పి.రాంరెడ్డి అన్నారు. శనివారం నంగునూరు మండల కేంద్రంలోని ప్రాథమిక పశు వైద్య కేంద్రం హరితహారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ నాయకులు రేకులపల్లి వెంకట్ రెడ్డి, సిబ్బంది బండి బాలరాజు,సురేష్, యాదగిరి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు వ్యవసాయ బావిలో పడ్డ నక్క

రైతుల సహాయం తో బయటకు తీసిన ఫారెస్ట్ అధికారులు



నవతెలంగాణ-చేర్యాల:

చేర్యాల మున్సిపాలిటీ పరిధి రోళ్లబండ కాలనీ శివారులో రామగల్ల నాగరాజు అనే రైతుకు చెందిన వ్యవసాయ బావిలో దారితప్పి ప్రమాదవశాత్తు నక్క పడిపోయిన ఘటన చోటుచేసుకుంది.శనివారం ఉదయం నక్కను గమనించిన రైతులు చేర్యాల ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ రాముడుకు సమాచారం అందించారు. ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ శ్రీనివాస్ సిబ్బందితో అక్కడికి చేరుకొని స్థానిక రైతుల సహాయంతో వలవేసి నక్కను బావిలో నుండి పైకి తీసి తిరిగి అడవి లోకి వదిలేసారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ అంకుగారి స్వరూప రాణి-శ్రీధర్ రెడ్డి, వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్ రెడ్డి, రావుల ఉమేష్,రైతులు పాల్గొన్నారు.

మొక్కలు నాటుదాం పర్యావరణాన్ని పరిరక్షిద్దాం



నవ తెలంగాణ-దుబ్బాక

పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి అన్నారు.శనివారం హరితహారం లో భాగంగా దుబ్బాక పురపాలిక కేంద్రంలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయానికి వెళ్ళే దారిలో రోడ్డుకిరువైపులా మొక్కలు నాటడం జరిగిందన్నారు.హరిత దుబ్బాక గా తీర్చిదిద్దేందుకు పురపాలిక పరిధిలోని ప్రజలు తమ ఇంటి ముందర మొక్కలు నాటాలని కమిషనర్ గణేష్ రెడ్డి కోరారు.వర్క్ ఇన్ స్పెక్టర్ బుస్స ప్రవీణ్ కుమార్,మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

పాత వస్తువులను ట్రిబుల్ ఆర్‌కు అందించాలి

మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్



ఇంట్లో చాలాకాలంగా మీకు ఉపయోగపడకుండా వేరే ఇతరులకు ఉపయోగపడే వస్తువులు ట్రిబుల్ ఆర్ సెంటర్కు అందించాలని హుస్నాబాద్ మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న అన్నారు . శనివారం హుస్నాబాద్ పట్టణంలోని రెండో వార్డ్ లో మున్సిపల్ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో ట్రిబుల్ ఆర్ పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ పాత బొమ్మలు, ప్లాస్టిక్ వస్తువులు, ఫుట్వేర్, పాత పుస్తకాలు, ఎలక్ట్రానిక్ వస్తువులు, పాత బట్టలు ఉన్నట్లయితే ట్రిబుల్ ఆర్ సెంటర్ కు ఇవ్వాలన్నారు. దీంతో తమ వంతు పర్యావరణ పరిరక్షణకు కృషి చేసినట్లు అవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ అనిత రెడ్డి , వార్డు కౌన్సిలర్ భోజు రమాదేవి రవీందర్, ఇంచార్జి శానిటరీ ఇన్స్పెక్టర్ శంకర్, ఇంజనీర్ రవికుమార్, వార్డ్ ఆర్ పి శ్రీలత, జవాన్ ప్రభాకర్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఏసీపిని కలిసిన బిఆర్ఎస్ నాయకులు



నవతెలంగాణ కొండపాక

సిద్దిపేట ఏసీపీగా బాధ్యతలు స్వీకరించిన సురేందర్ రెడ్డిని కొండపాక బిఆర్ఎస్ నాయకులు శనివారం కలిశారు. కొండపాక బిఆర్ఎస్ అధ్యక్షులు నూనె కుమార్ ఆధ్వర్యంలో నాయకులు సురేందర్ రెడ్డికి శాలువాతో సన్మానించి బొకే అందజేసి శు భాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట నాయకులు బాబు, భాను, రంజిత్ ఉన్నారు.

మర్కుక్‌లో జల కళ



నవతెలంగాణ-మర్కుక్

గత ఐదు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మండల పరిధిలోని చేబర్తి ,కాశిరెడ్డిపల్లి,తదితర గ్రామాలలో చెరువులు,కుంటలు నిండి పొంగి పొర్లుతూ,జల కళ సంతరించుకుంది .దీంతో వృద్ధులు, చిన్న పిల్లలు ఈ వర్షాలతో తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. గురువారం రాత్రి నుంచి శుక్రవారం తెల్లవారు జాము వరకు ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షానికి టమాట,మిర్చి,తదితర కూరగాయల పంటలు తీవ్రంగా దెబ్బతినగా అన్నదాతలకు భారీ నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.